అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :105 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 01 - డిసెంబర్ - 2025


## పుతిన్ తో విందుకు శశి థరూర్... రాహుల్, ఖర్గేలకు అందని ఆహ్వానం!



2లో

- ★పుతిన్ గౌరవార్థం ఈ రాత్రి భారత ప్రభుత్వం విందు
- ★విదేశాంగ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా తనను పిలిచారన్న థరూర్
- ★రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

## పాన్ మసాలాపై కొత్త సెస్సు..
# బిల్లుకు లోక్ సభ ఆమోదం

పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు

జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం

సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

ఢిల్లీ : పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై



సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. మిగతా..2లో

## పౌర అణుశక్తి రంగంలోనూ
# ప్రైవేటు రంగానికి ద్వారాలు
## బిజినెస్ ఫోరంలో ప్రధాని మోదీ

రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యం సాధించాలని నిర్ణయం

ప్రధాని వికసిత్ భారత్ లక్ష్య సాధనే సంస్కరణల ముఖ్య ఉద్దేశం: ప్రధాని మోదీ

ఢిల్లీ : పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించనున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. దీనివల్ల కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఢిల్లీలో



జరిగిన భారత్-రష్యా బిజినెస్ ఫోరంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి ప్రధాని మోదీ పాల్గొన్నారు. రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యాన్ని సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించినట్లు తెలిపారు. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2లో

- ★అప్పటి పరిస్థితిని బట్టి పవన్ కల్యాణ్ మీద మాట్లాడానని వెల్లడి
- ★తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లికి వెళ్లిన మంత్రి
- ★చంద్రబాబు విజన్ 2020కి ప్రతిరూపమే హైదరాబాద్ అని కితాబు

# తెలంగాణ అభివృద్ధి కోసం
# ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

- వరంగల్ జిల్లా నర్సంపేటలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రూ.532 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగం



హైదరాబాద్ : తెలంగాణ వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ ఎయిర్?పోర్ట్ కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క విమానాశ్రయాన్ని కూడా సాధించలేదని ఆయన విమర్శలు గుప్పించారు. మిగతా..2లో

## విచారణకు పూర్తి స్వేచ్ఛనిస్తామన్న పొంగులేటి




2లో

- ●తమ కుటుంబ సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై కేసుపై పొంగులేటి స్పందన
- ●అధికారాన్ని అడ్డుపెట్టుకొని కేసును ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వ్యాఖ్య

## వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం

ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్ష

ఢిల్లీ : భారత్- రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్? పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్?కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయిల్, గ్యాస్?, బొగ్గు అన్నింటినీ సరఫరా చేస్తామని వెల్లడించారు. మిగతా..2లో



## విమానాన్ని పేల్చేస్తాం: హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈ-మెయిల్ బెదిరింపు

అధికారులు అప్రమత్తం.. సురక్షితంగా విమానం ల్యాండింగ్

తనిఖీలు నిర్వహించగా లభించని అనుమానాస్పద వస్తువులు

ఢిల్లీ : దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాన్ని పేల్చేస్తామంటూ మిగతా..2లో




## రేవతి పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ఆనందపడ్డాను



2లో

- ★మహిళా కానిస్టేబుల్ రేవతికి సీమంతం చేసిన హోంమంత్రి అనిత
- ★పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన కానిస్టేబుల్
- ★విశాఖలో విధుల్లో ఉన్న రేవతిని పలకరించి, చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి
- ★ఇదొక మరిచిపోలేని అనుభూతి అంటూ మంత్రి అనిత వ్యాఖ్య

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ఒక మహిళా కానిస్టేబుల్ పట్ల తనకున్న ఆత్మీయతను చాటుకున్నారు.

## హైదరాబాద్‌లో భారీ హవాలా రాకెట్ గుట్టురట్టు...
# రూ.4.05 కోట్లు స్వాధీనం

- ●కారులో తరలిస్తున్న రూ.4.05 కోట్ల హవాలా సొమ్ము స్వాధీనం
- ●హైదరాబాద్ పోలీసులకు చిక్కిన గుజరాత్ వ్యాపారులు ఇద్దరు
- ●నాగ్‌పూర్ నుంచి బెంగళూరుకు అక్రమంగా డబ్బు రవాణా
- ●చీటింగ్ కేసులో నిందితుడిని పట్టుకోగా వెలుగులోకి వచ్చిన రాకెట్
- ●నేరం అంగీకరించిన ప్రధాన నిందితుడు ప్రకాశ్ ప్రజాపతి

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు భారీ హవాలా రాకెట్‌ను ఛేదించారు. కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.4.05 కోట్ల నగదును స్వాధీనం చేసుకుని, ఇద్దరు




నిందితులను అరెస్ట్ చేశారు. నాగ్‌పూర్ నుంచి బెంగళూరుకు ఈ హవాలా డబ్బును తరలిస్తున్నట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. నార్త్ జోన్ డీసీపీ ఎస్. రశ్మీ పెరుమాళ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు, మహబూబ్‌నగర్ జిల్లా అడ్డకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోయిన్‌పల్లి పోలీసులు తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉన్న హ్యుందాయ్ క్రెటా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను గుజరాత్‌కు చెందిన వ్యాపారులు ప్రకాశ్ మోతీభాయ్ ప్రజాపతి (30), ప్రగ్నేశ్ కీర్తిభాయ్ ప్రజాపతి (28)గా గుర్తించారు. వీరిలో ప్రధాన నిందితుడైన ప్రకాశ్ ప్రజాపతిపై 2024 డిసెంబర్ 7న బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. హైదరాబాద్ నాగోల్‌కు చెందిన విశ్వనాథ్ చారి అనే వ్యక్తిని క్యాష్-ఆర్‌టీజీఎస్ డీల్ పేరుతో రూ.50 లక్షలు మోసం చేశాడనే ఆరోపణలపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ చీటింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే ప్రకాశ్ కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు, శుక్రవారం అతడిని పట్టుకున్నారు. విచారణలో, తాను రూ.50 లక్షలు మోసం చేసినట్లు, అలాగే రూ.4.05 కోట్ల హవాలా డబ్బును తరలిస్తున్నట్లు ప్రకాశ్ అంగీకరించాడని డీసీపీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు మూలాలు, సంబంధాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

## పిల్లలంటే నాకు చాలా ఇష్టం అందుకే అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా

- ● పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో మెగా టీచర్ పేరెంట్ మీటింగ్?లో పాల్గొన్న మంత్రి లోకేశ్
- ● టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేలా ఒక చట్టం తీసుకొచ్చామని వెల్లడి




2లో

అమరావతి : పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పాలని తల్లిదండ్రులకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని గ్రామంలో సీఎం చంద్రబాబుతో కలిసి లోకేశ్ మెగా టీచర్ పేరెంట్ మీటింగ్

మొదటి పేజి తరువాయి

# రేవతి పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ఆనందపడ్డాను

తాను సోదరిలా భావించి సీమంతం జరిపిన మహిళా కానిస్టేబుల్ రేవతి పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆ చిన్నారిని తన చేతులతో ఆశీర్వదించడం మరిచిపోలేని అనుభూతి అని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. “మహిళా దినోత్సవ వేళ సోదరిగా భావించి ఓ మహిళా కానిస్టేబుల్ కు సీమంతం నిర్వహించాను. ఆ సోదరి రేవతి ఇప్పుడు పండంటిబిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ఆనందపడ్డాను. విశాఖపట్నం ఏయూ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంలో అక్కడ విధులు నిర్విహిస్తున్న కానిస్టేబుల్ రేవతిని పలకరించడం జరిగింది. ఆడపిల్లకు జన్మనిచ్చినట్టు చెప్పింది. రేవతి భర్త బిడ్డను నాకు అందించి ఆశీర్వదించాలని కోరారు. రేవతికి సీమంతం చేసిన చేతులతోనే ఆ చిన్నారికి ఆశీర్వాదాలు అందించడం మరిచిపోలేని అనుభూతి” అని పేర్కొన్నారు.

# పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

# పుతిన్ తో విందుకు శశి థరూర్... రాహుల్, ఖర్గేలకు అందని ఆహ్వానం!

ఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గౌరవార్థం భారత ప్రభుత్వం ఈ రాత్రి ఏర్పాటు చేయనున్న విందులో కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ పాల్గొననున్నారు. అయితే, పార్టీ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు మాత్రం ఈ విందుకు హాజరు కావడం లేదు. వారికి ఆహ్వానం అందలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు ఎన్డీటీవీకి వెల్లడించాయి. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న హోదాలో తనకు ఈ విందుకు ఆహ్వానం అందిందని శశి థరూర్ స్వయంగా ధృవీకరించారు. ప్రభుత్వ విందులకు ఆహ్వానాలు పంపే ప్రక్రియ గురించి తనకు అవగాహన లేదని, రాహుల్, ఖర్గేలను ఎందుకు పిలవలేదో తెలియదని ఆయన వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీతో థరూర్ సంబంధాలు అంత సజావుగా లేని నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. విదేశీ అధినేతలు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతలతో సమావేశమయ్యే సంప్రదాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం పక్కన పెడుతోందని, వారిని కలవకుండా ప్రోత్సహించడం లేదని రాహుల్ గాంధీ నిన్ననే విమర్శలు చేశారు. వాజ్‌పేయి హయాంలో కూడా విపక్ష నేతలను కలిసే సంప్రదాయం ఉండేదని గుర్తు చేశారు. ఆయన ఈ ఆరోపణలు చేసిన మరుసటి రోజే, పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఖర్గే, రాహుల్ గాంధీలకు ఆహ్వానం అందకపోవడం గమనార్హం.

# పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి ద్వారాలు

వికసిత్ భారత్ లక్ష్యసాధనే ఈ సంస్కరణల ముఖ్యఉద్దేశమని ప్రధాని మోదీ చెప్పారు. “రక్షణ, అంతరిక్ష రంగాల్లో ప్రైవేటు రంగానికి ద్వారాలు తెరిచాం. ఈ రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయి. ఇక పౌర అణుశక్తి రంగంలోనూ కొత్త అవకాశాల ద్వారాలు తెరవబోతున్నాం. ఇవి పరిపాలనాపరమైన సంస్కరణలు కావు. మనసుతో చేపట్టిన సంస్కరణలు. వికసిత్ భారత్ లక్ష్యసాధనే ఈ సంస్కరణల ఉద్దేశం. రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు ప్రాధాన్యం ఇచ్చాం. చెన్నై-వ్లాదివొస్టోక్ కారిడార్‌పై ముందుకు వెళ్లేందుకు కట్టుబడి ఉన్నాం. దీనివల్ల రవాణా సమయం తగ్గుతుంది. వ్యయం తగ్గుతుంది. వాణిజ్యానికి కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయి. డిజిటల్ టెక్నాలజీ సాయంతో కస్టమ్స్, రవాణా క్రమబద్ధీకరణ వ్యవస్థను వర్చువల్ వాణిజ్య కారిడార్‌తో అనుసంధానం చేయొచ్చు. దీనివల్ల కస్టమ్స్ క్లియరెన్స్ వేగం పెరుగుతుంది. పేపర్ వర్క్ తగ్గుతుంది. కార్గో మూమెంట్ వేగం పెరుగుతుంది.”

# వికసిత్ భారత్‌కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తాం

వికసిత్ భారత్?కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ ప్రసంగించారు. “ఇంధన రంగంలో కూడా విజయవంతమైన భాగస్వామ్యం ఉంది. భారత ఇంధన రంగం అభివృద్ధికి ఆయిల్, గ్యాస్, బొగ్గుతో సహా అవసరమయ్యే అన్నింటిని సరఫరా చేయడానికి మేము భారత్‌తో వ్యాపార భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. వేగంగా ఎకానమీ వృద్ధి చెందుతున్న భారత్‌కు అంతరాయం లేకుండా ఇంధన సరఫరాను కొనసాగించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మేము అతిపెద్ద భారత అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించే ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. ఇప్పటికే ఆరు రియాక్టర్లలో మూడింటిని ఇంధన నెట్‌వర్క్‌కు అనుసంధానించాం. మీతో సంతోషంగా ఒకటి పంచుకోవాలని కోరుకుంటున్నాను. ద్వైపాక్షిక చెల్లింపుల కోసం భారత్, రష్యా క్రమంగా జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయి. వాణిజ్య చెల్లింపులలో దీని వాటా ఇప్పటికే 96 శాతం ఉంది.”

# విచారణకు పూర్తి స్వేచ్ఛనిస్తామన్న పొంగులేటి

హైదరాబాద్: తప్పు చేస్తే తన కుమారుడైనా శిక్షకు అర్హుడేనని, చట్టం ముందు అందరూ సమానమేనని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై నమోదైన భూ వివాదం కేసుకు సంబంధించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం, ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిలోకి జేసీబీలతో ప్రవేశించి కూల్చివేతలకు పాల్పడ్డారనే ఆరోపణలతో రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాక్ష్యాధారాలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, దౌర్జన్యం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయంపై అధికారులతో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, “తప్పు చేసినప్పుడు నేను అయినా, నా కొడుకు అయినా శిక్ష అనుభవించాల్సిందే. ప్రతిపక్షాలు కేసులు పెట్టించాయని చెప్పడం సరికాదు. మేము ప్రభుత్వంలో ఉన్నామని నా కుమారుడిపై కేసు నమోదు చేయవద్దని చెప్పే ఉద్దేశం మాకు లేదు” అని అన్నారు. కేసు నమోదైన తర్వాత విచారణలో నిజ నిర్ధారణ జరుగుతుందని, తప్పు తేలితే చట్ట ప్రకారం శిక్ష పడుతుందని ఆయన వివరించారు. ఒకవేళ ఆరోపణల్లో నిజం లేకపోతే, వార్తలు రాసిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని మంత్రి వ్యాఖ్యానించారు.

# విమానాన్ని పేల్చేస్తాం: హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్తమైన అధికారులు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసి ప్రయాణికులను కిందకు దించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఇప్పటి వరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. హైదరాబాద్ నగరానికి వచ్చే విమానాలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల బాంబు బెదిరింపులు వస్తున్నాయి. గురువారం కూడా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చే విమానాలను లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో దానిని అహ్మదాబాద్‌కు మళ్లించి తనిఖీలు నిర్వహించారు. షార్జా నుంచి నగరానికి వస్తున్న మరో విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది.

# పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మీద తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నాయకుల దిష్టి తగిలిందని ఇటీవల పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన సినిమాలను తెలంగాణలో ఆడనివ్వమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు మంత్రి కోమటిరెడ్డి ఏపీకి వెళ్లారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు అలా మాట్లాడానని అన్నారు. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చానని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి ఉండాలని, ఇదే స్నేహం కొనసాగాలని ఆకాంక్షించారు. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపమే హైదరాబాద్ అని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు విజన్‌కు తగినట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని అన్నారు.

# పిల్లలంటే నాకు చాలా ఇష్టం అందుకే అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా

మొదటి పేజి తరువాయి

పాల్గొన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో భోదనకు సంబంధించిన వినూత్న పద్ధతుల ప్రదర్శనను తిలకించారు. రాష్ట్ర సమగ్ర శిక్షా రూపొందించిన ప్రాథమిక నమూనా తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థుల మధ్య సీఎం, మంత్రి కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## పిల్లలంటే నాకు చాలా ఇష్టం అందుకే అడిగి మరీ విద్యాశాఖ తీసుకున్నా: మంత్రి లోకేశ్




ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశంలోనే నెం.1 చేయాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు. అన్న సమానమైన పవన్ కల్యాణ్ నాకు ఎప్పుడూ సలహాలు ఇస్తుంటారని అన్ని విషయాలపై పవన్‌తో ఎప్పుడూ చర్చిస్తూనే ఉంటాని అన్నారు. మధ్యాహ్న భోజనం, స్కూల్ కిట్, మహిళలకు గౌరవం వంటి అంశాలపై చర్చిస్తామని ఎప్పటికప్పుడు నాకు సలహాలు ఇస్తున్న పవన్ అన్నకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటే నైతిక విలువలు ఉండాలి సూచించారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలని చాగంటిని సలహాదారుగా నియమించామని తెలిపారు. కేబినెట్ హోదాతో చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని కేబినెట్ హోదా ఇచ్చినా ప్రభుత్వ సదుపాయాలను చాగంటి వినియోగించుకోలేదని మంత్రి లోకేశ్ అన్నారు. పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సీఎం ఆదేశించారని మంత్రి లోకేశ్ తెలిపారు. టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరిగేలా ఒక చట్టం తీసుకొచ్చామని దేశ భవిత తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందని సీఎం విశ్వసిస్తారని చెప్పారు. ప్రపంచానికి నైపుణ్యం ఉన్న యువతను అందించాలనే లక్ష్యంతో నడుస్తున్నామని తెలిపారు సీఎం కల నెరవేరాలంటే విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకోవాలని గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పీటీఎం సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేది సీఎం లక్ష్యమని తెలిపారు. పిల్లల్లో దేవుళ్లు కనిపిస్తారు అందుకే పిల్లలంటే నాకు బాగా ఇష్టమని తెలిపారు. పిల్లలంటే ఇష్టముండటం వల్లే చంద్రబాబును అడిగి విద్యాశాఖ తీసుకున్నానని మంత్రి లోకేశ్ తెలిపారు.

# చదువే బలమైన ఆయుధం - లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే ఉంది

ఇలాంటి సమావేశాలు ఎప్పుడూ జరగలేదు : ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని ఇప్పుడు భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండాపోయాయని ఈ సందర్భంగా పవన్ వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగలేదన్నారు. పవన్ కల్యాణ్‌తో 1998లో సినిమా తీయాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లోకి రావడంతో అది సాధ్యం కాలేదన్నారు. “ విద్యార్థులకు ఉపాధి కల్పించేలా నైపుణ్యాలు అందించాలి. జాతీయ విద్యా విధానంలో స్కిల్ బేస్డ్ లెర్నింగ్ ఉండాలని ప్రధానికి విన్నవించా. కూటమి నాయకులు పిల్లలకు గ్రంథాలయం సదుపాయాలు కల్పించాలి. మెగా పీటీఎం సమావేశానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మెగా పీటీఎం సమావేశాలు నిర్వహించాలన్న లోకేశ్ ఆలోచన అద్భుతం. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉంది. స్కూల్ క్రీడా మైదానం సరిపోవట్లేదని విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. విద్యార్థులకు క్రీడా మైదానం సమకూర్చేలా ఉన్నతాధికారులు పరిశీలించాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తా. పిల్లల ఆలోచనలు మెరుగుపరిచేందుకు గ్రంథాలయం ఎంతో అవసరం. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు కృషి చేయాలి. శ్రీశారదా జెడ్పీ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు అందజేస్తాను.” - పవన్ కల్యాణ్, ఉప ముఖ్యమంత్రి అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుంది : మరోవైపు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక దినోత్సవంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దండించినప్పుడు తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తోందని రానున్న మూడేళ్లలో నాణ్యమైన విద్యకు గట్టి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల




మార్పులు తీసుకువస్తోందని టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు వెల్లడించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా

మొదటి పేజి తరువాయి

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్?పై పలు విమర్శలు గుప్పించారు. ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలన కూల్చారు : వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కాకతీయ విశ్వవిద్యాలయం పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వరంగల్ జిల్లా ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని ప్రజలను ప్రశంసించారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతోందని రేవంత్ రెడ్డి వివరించారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ వస్తే



కరెంట్ ఉండదని ఆనాటి సీఎం దుష్ప్రచారం చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతు బంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యిందని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా, ఎవరితోనైనా మాట్లాడతా: సీఎం “వరంగల్ విమానాశ్రయం కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడు ప్రయత్నించలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించి కొత్తగా ఒక్క ఎయిర్‌పోర్టును కూడా సాధించలేదు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఇచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు మాత్రమే మనకు దిక్కు. హైదరాబాద్‌లో కనిపించే వృద్ధి వరంగల్‌లోనూ ఉండాలని నిర్ణయించాం. మామునూరు ఎయిర్‌పోర్టుకు త్వరలోనే భూసేకరణ పూర్తి చేస్తాం. వచ్చే మార్చిలో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు ప్రారంభం అవుతాయి”- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం : వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని రేవంత్ రెడ్డి వివరించారు. గత సీజన్‌లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతు భరోసా కింద అన్నదాతలకు ఇచ్చామన్నారు. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వివరించారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డుల్లో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించామన్న రేవంత్ రెడ్డి, సన్నబియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా ఎవరితోనైనా మాట్లాడతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందరూ అండగా నిలిస్తే దిల్లీనైనా ఢీకొడతానని అన్నారు.

# భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశం.. ఈ బంధం మరింత బలోపేతమవ్వాలి!

ఈ శిఖరాగ్ర సమావేశం లక్ష్యం.. ద్వైపాక్షిక పురోగతిని సమీక్షించడం, రక్షణ, అంతరిక్షం, ఇంధనం, వాణిజ్య సహకారంలో కొనసాగుతున్న కార్యక్రమాలను అంచనా వేయడం, భవిష్యత్ నిబద్ధతలను రూపొందించడం. భారత్‌పై అమెరికా ఆంక్షలు విధించడంతో, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొంతమేరకు తగ్గించుకుంది. భారత్-రష్యా స్నేహానికి ఆర్థిక మూలస్తంభంగా ఉన్న ఈ కొనుగోళ్ల తగ్గింపు రష్యాపై కొంత ఆర్థిక ఒత్తిడిని పెంచుతోంది.

## డాలర్ బలహీనపడినా రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

## రష్యాకు వివిధ మార్గాల్లో చేదోడు

ఈ నేపథ్యంలో పుతిన్ పర్యటన కేవలం రక్షణ లేదా ఎనర్జీ రంగాలకే పరిమితం కాకుండా.. రష్యాకు వివిధ మార్గాల్లో చేదోడుగా నిలిచే కొత్త ఆర్థిక, వ్యూహాత్మక ఒప్పందాలను అన్వేషించేందుకు ఉపయోగపడనుంది. -400 ట్రయంఫ్ క్షిపణి రక్షణ వ్యవస్థ డెలివరీలు, దాని భవిష్యత్తు నిర్వహణపై డీల్స్ కుదిరే అవకాశం ఉంది. %ూఖ%-203 అసాల్ట్ రైఫిల్స్ తయారీకి సంబంధించిన వెంచర్లపై ఒప్పందం, అత్యాధునిక రక్షణ సాంకేతికత అభివృద్ధిలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి డీల్స్ జరిగే అవకాశం ఉంది.

## ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!

## డాలర్‌పై ఆధారపడడం తగ్గించాలి..

చమురు, రక్షణ పరికరాల కొనుగోళ్ల విషయంలో డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడం ఇరు దేశాల లక్ష్యం. దీని కోసం దేశీయ కరెన్సీలైన రూపాయి, రూబుల్ ద్వారా చెల్లింపులు జరిపే సుస్థిర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంపై కీలక ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఇది అంతర్జాతీయ చెల్లింపుల ఆంక్షల ప్రభావాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. భారతదేశంలో రష్యన్ సాంకేతికతతో నిర్మిస్తున్న కూడంకుళం అణు విద్యుత్ ప్లాంట్ తదుపరి యూనిట్ల నిర్మాణాన్ని



వేగవంతం చేసేందుకు ఒప్పందాలు, గగన్‌యాన్ వంటి భారత అంతరిక్ష కార్యక్రమాలకు రష్యా సహకారం, సంయుక్త ఉపగ్రహ నిర్మాణ ప్రాజెక్టులపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

## కొత్త విత్తన బిల్లు ఎవరి కోసం?

## కొత్త రకాల డీల్స్‌కి ప్రాధాన్యత!

చమురు కొనుగోళ్లు తగ్గిన నేపథ్యంలో రష్యా భారత్ నుంచి ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ప్రయోజనం పొందేందుకు కొన్ని కొత్త రకాల డీల్స్‌కు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. ఆంక్షల ప్రభావం తక్కువగా ఉన్న రంగాలపై దృష్టి సారిస్తూ భారత్ నుంచి రష్యాకు వ్యవసాయ ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్ (ముఖ్యంగా జెనరిక్ మందులు), ఐటీ సేవలను పెద్ద ఎత్తున ఎగుమతి చేసుకునేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. రష్యా ఈ రంగాల్లో భారత్‌ను సుస్థిర సరఫరాదారుగా గుర్తించడానికి ఒప్పందం కుదిరే అవకాశం ఉంది.

## భారత కార్మిక చట్టాలకు కొత్త శకం.. శతాబ్దపు పెద్ద సంస్కరణ

## నార్త్-సౌత్ ట్రాన్స్‌ఫోర్ట్ కారిడార్

ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌ఫోర్ట్ కారిడార్ కార్యక లాపాలను వేగవంతం చేయడంపై ఇరు దేశాలు ఆసక్తిగా ఉన్నాయి. ముంబైని రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌తో కలుపుతూ ఇరాన్ మీదుగా సాగే ఈ కారిడార్ పశ్చిమ దేశాల ద్వారా కాకుండా, ప్రత్యామ్నాయ వాణిజ్య మార్గాన్ని అందిస్తుంది. ఇది రష్యా తన వస్తువులను ఇతర దేశాలకు తరలించడానికి కీలక వ్యూహాత్మక ప్రత్యామ్నాయం అవుతుంది. రష్యా తన లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ అమ్మకాలను భారత్‌లో పెంచేందుకు ప్రయత్నించవచ్చు. ముఖ్యంగా ఆర్కిటిక్ ప్రాంతంలోని ఇంధన ప్రాజెక్టుల్లో భారత పెట్టుబడులు పెంచేందుకు ఒప్పందాలు కుదరవచ్చు.. ఇలా ఇరు దేశాల మధ్య వివిధ వ్యాపార, దౌత్య, రక్షణ ఒప్పందాలతో ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# డాలర్ బలహీనపడినా రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది. కానీ డాలర్ పతనం అవుతున్నా, మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు.

ట్రాన్స్‌జెండర్లు కూడా మనుషులే..!

యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకును రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు.

భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశం.. ఈ బంధం మరింత బలోపేతమవ్వాలి!

రూపాయి బలి కావడానికి కారణం?

దేశ ఆర్థిక వ్యవస్థ స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ-ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెది రింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవు తున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది.

కొత్త విత్తన బిల్లు ఎవరి కోసం?

చేతులెత్తేసిన ఆర్‌బీఐ..

రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్స్ఛేంజ్‌ని మార్కెట్‌లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్‌బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్స్ఛేంజ్‌గా విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్‌బీఐ ఇప్పుడు జోక్యం

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి,వెంకటేశ్వర్ల పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలి పరకాల ఎమ్మెల్యే రేవూరి



**అక్షర విజేత: హన్మకొండ/నడికుడ :** శుక్రవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి వార్డ్ మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారంని నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజి రెడ్డి ఉంగరం గుర్తు మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలే మా పాలకులని, ప్రజల మేరకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.గెలిచి వచ్చిన వారి గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదనీ అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళు ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. పార్టీలకు అధికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు.

# జాతర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని జాతర్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పెందూర్ ఈశ్వర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రజల సందడి మధ్య ప్రత్యేక ఆకర్షణగా జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పటేల్ గోడం భీంరావు (జతర్ల), రాంనగర్ పటేల్ గోడం మాన్కు, సిడం భీంరావ్, మహాజన్ కొట్నాక్ అమృత్, సిడం మాన్కు, దిన్కర్, అత్రం యాదవ్, అత్రం హరీష్, ప్రాసిడెంట్ కళ్యాణ్ మాడవి, ప్రధాన కార్యదర్శి సెద్మకి సాయి, గోడం కిరణ్, మేస్రం నాగేందర్ తదితరులు పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధి పట్ల సేవాభావంతో పనిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి పెందూర్ ఈశ్వర్ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో నామినేషన్ వేడుక ఉత్సవంలా సాగి ప్రజల్లో ఉత్సాహం నెలకొంది.

# బిఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ ఏడో వార్డు మాజీ మెంబర్ చేరిక



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు మాజీ నెంబర్ అంకురి రాములు అలాగే మరో వ్యక్తి కుమ్మరి నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పబ్బతి పర్వతాలు, మాజీ జెడ్పిటిసి భీమన్న, మాజీ సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్యం, సుధాకర్ రెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ బరిలో నిలిచిన అభ్యర్థులకు అవగాహన

### జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్

### సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మొదటి విడతలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల గ్రామాలలో సర్పంచి, వార్డు అభ్యర్థులు ఖరారు కావడం జరిగింది, ఈ సందర్భంగా కర్రారైన అభ్యర్థులకు సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఎన్నికల నియమావళి పట్ల, ఖర్చుల నిర్వహణ, ప్రచారము, సమయపాలన అంశాలపై శుక్రవారం రోజున అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశం నందు ఎన్నికల బరిలో ఉన్న అభర్థులకు సూచనలు, నియమ నిబంధనలతో కూడిన పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎన్నికల పరశీలకులు రవి, జిల్లా ఎస్పీ నర్సింహ సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు, ఎన్నికల నియమాలు పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. పరిమితికి మించి ఖర్చులు పెట్టవద్దని ప్రతి దానిని ఎన్నికల పరిశీలకులు గమనిస్తూ ఉంటారని సూచించిన నిబంధనల ప్రకారం ఖర్చులు పెట్టుకోవాలని కోరారు, సమయపాలన ముఖ్యమని సూచించారు. అనంతరం ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఎన్నికల బరిలో అంతా సొంత ఊరు వారి ఉంటారు కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని ప్రచార సమయంలో ఒకరికొకరు ఎదురుపడి సమస్యలు తెచ్చుకోవద్దని సూచించారు. ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి 200 మీటర్ల పరిధి ఆంక్షలు అమలులో ఉంటాయని ఆంక్షలకు తగినట్లుగా నడుచుకోవాలని అన్నారు. ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సూచించారు. బాణాసంచా పేల్చడం, డిజె లు ఉపయోగించడం నిషిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో, రూరల్ ఎస్సై బాలు నాయక్, మండలాధికారులు, ఎన్నికల విధుల సిబ్బంది ఉన్నారు,

# అసాధారణ ప్రతిభావంతుడు: డా. ఎన్.వి.ఎన్. చారి





డాక్టర్.ఎన్.వి.ఎన్ చారి, జ్ఞానానికి , సేవకు తన జీవితాన్నంతా అంకితం చేసిన ఆదర్శ విద్యావేత్త. అర్థం కోసం కాదు, అర్థవంతమైన జీవితం కోసం తనను తాను విద్యారంగానికి అంకితం చేసుకొన్న అరుదైన విద్యా దీప్తి

**డా.ఎన్.వి.ఎన్.చారి.ఆయన జీవనయానం**

ఉత్తమ ఉపాధ్యాయునిగా, పరిశోధకునిగా, కవిగా, ఆధ్యాత్మిక సేవలోనూ, సామాజిక నిబద్ధతతో సాహిత్యం,కళలు, ఇలా విభిన్న రంగాలలో దేదీప్యమానంగా వెలిగిపోతూ అద్భుత మైన సేవలు చిరునవ్వుతో అందించిన ప్రేమ మూర్తి.ఆయన వ్యక్తిగతం గా ఎన్నో ఘనతలు సాధించినా స్నేహ శీలి, నిగర్వి డాక్టర్.ఎన్.వి.ఎన్.చారి. ఇటు అధ్యాపక వర్గానికి,అటు విద్యార్థి లోకానికి, మొత్తం సమాజానికి ఆయన స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.

**జననం- బాల్యం**

నేటి హనుమకొండ జిల్లాలో కమలాపూర్ మండలంలో 'మర్రిపల్లి గూడెం' లోని శ్రీవైష్ణవ కుటుంబానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు, ప్రవచకులు నల్లన్ చక్రవర్తుల చక్రాచార్యులు వేదమ్మ దంపతులకు 01-01-1959న జన్మించారు. మొత్తం ఎనిమిది మంది సంతానంలో ముగ్గురు అక్కలు, ఇద్దరు అన్నలు ఇద్దరు తమ్ములు కలిగిఉన్నారు. బాల్యం నుండే క్రమశిక్షణ, పఠనాభిలాష,వేదికపై వినూత్న వ్యక్తీకరణ ఆయన వ్యక్తిత్వానికి పునాది. వ్యాకరణ సూత్రాలు, కావ్యాలు, కథలు ,నవలలు చదవడం అనే అభ్యాసం వీరి అమ్మగారి నుండి లభించింది.

**విద్యా ప్రస్థానం**

స్వగ్రామంలో ప్రాథమిక విద్య, 8 నుండి 10 వరకు లష్కర్ బజార్ ప్రభుత్వ అభ్యసనోన్నత పాఠశాలలో చదువుకున్నారు. వ్యాసరచన, వక్తృత్వము, ఏకపాత్రాభినయ ప్రదర్శనలలో అనేక బహుమతులు హైస్కూల్ విద్యా ప్రాయంలోనే పొందారు. ఇంటర్ ఎం.ఇ.సీ.గ్రూపుతో హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ (బీ.కాం.) కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (1977-1080) బికాం పూర్తిచేశారు. కాకతీయ యునివర్సిటిలో ఎం.కాం., పీ.హెచ్.డీ., అమ రావతి యునివర్సిటీలో ఎం.ఫిల్ , .ప్రొడెక్టివ్ కౌన్సిల్ ద్వారా పీజీడీసీపి పూర్తి చేశారు. "గ్రామీణాభివృద్ధిలో జిల్లా పారిశ్రామిక సంస్థల పాత్రపై" పరిశోధన పత్రం సమర్పించి ఎం. ఫిల్, డిగ్రీ పొందారు. అలాగే "ఆంత్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్" పై డాక్టరేట్ (2005) సాధించారు.అంతే కాకుండా యునివర్సిటీ గ్రాంట్స్ ఆర్థిక సహకారం తో "గ్రామీణ బాంకులలో నిరర్థక ఆస్తులపై" సూక్ష్మ యోజన పథకం పై మైనర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ (ఎం.ఆర్.పి.) పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.ఎం.బీ.ఏ.( ఇగ్నో) %ఁ% ఎం.ఫిల్ ( వినాయక మిషన్ యునివర్సిటీ) రీసెర్చ్ స్కాలర్స్ కు మార్గదర్శి గా వ్యవహరించారు. అకౌంటింగ్-కంప్యూటర్ అప్లికేషన్స్ మేనేజ్మెంట్ రంగాలలో అనేక నవీన గ్రంథాల రచన ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంచిన విద్యా శిల్పి. గ్రూప్- విద్యార్థులకోసం సైన్స్ అండ్ టెక్నాలజీ ఆంగ్ల పుస్తక రచన చేశారు.

**ఉద్యోగ ప్రస్థానం: అకడమిక్ సేవా యజ్ఞం**

జూనియర్ లెక్చరర్ గా, అసోసియేట్ ప్రొఫెసర్-కామర్స్/కంప్యూటర్ అప్లికేషన్స్ హెడ్ గా హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పర్కాల్ లో ప్రిన్సిపాల్ గా పనిచేసి 2017 మే నెలలో పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత ప్రిన్సిపాల్ అరుణోదయ డిగ్రీ పీజీ కళాశాల, భీమారంలో స్పెషల్ ఆఫీసర్ గా, ఎం.జే.పీ.టీ.బీ.సీ.డబ్ల్యూ.ఆర్.డీ.సీ. సంస్థ లో 2023 వరకు పనిచేశారు.సిలబస్ రివిజన్ కమిటీ సభ్యునిగా ఉద్యోగ విద్యను పరిశ్రమ ధోరణులకు దగ్గర చేయడంలో ప్రాధాన్యం ఇచ్చారు. శాస్త్రీయ పరిశోధనా సేవలు "గ్రామీణ అభివృద్ధి, మైక్రోఫైనాన్స్" , "మెడికల్ టూరిజం, బ్రాండ్ స్టడీస్" కు అందించారు. సెమినార్లు-సిపోజియం, వర్క్ షాప్ లు, సిలబస్ రివ్యూ కమిటీ లు, అకడమిక్ గైడెన్స్ సెల్ యాక్టివిటీస్ లో చురుకుగా పాల్గొన్నారు: జాతీయ-అంతర్జాతీయ సెమినార్లలో విశిష్ట పరిశోధనా పత్ర సమర్పణలు చేశారు. ఉదాహరణకు: "ప్రపంచ ఆర్థిక సంక్షోభం - భారత ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం"బీ " నాణ్యమైన విద్యకు ఉపాధ్యాయుల పాత్ర", "ఉన్నత విద్య లో నాణ్యత భరోసా సాధనా పద్ధతులు-సమస్యలు, సవాళ్ళు " మొదలైన 50కి పైగా పరిశోధనా పత్రాలు సమర్పించారు.

**తెలుగు అకడమి కోసం :ఇంటర్,డిగ్రీ పుస్తకాలు:**

" ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం క్వశ్చన్ బ్యాంక్ ", " ఫైనాన్షియల్ అకౌంటింగ్ విత్ ట్రాలీ"బీ బి.కాం విద్యార్థులకు "అడ్వాన్స్ ఎకౌంటింగ్ విత్ ట్రాలి ప్యాకేజీ తో, ఫండమెంటల్స్ ఇన్ టెక్నాలజీ, కార్పొరేట్ అకౌంటింగ్, ఇ- కామర్స్, ఇలా అనేక పాఠ్య పుస్తకాలు రాశారు.

**ఇతర అకడమిక్ సంబంధిత సేవలు:**

నాణ్యతా విద్యపై సెమినార్ల నిర్వాహణ, పుస్తకాల సంపాదన "న్యాక్" పరిశీలకుడు"గా అనేక కళాశాలలకు నాణ్యతా ప్రమాణాలకు మార్గదర్శనం చేశారు.

**రచనా-సాంస్కృతిక అభిరుచి**

విద్యావేత్తగా మాత్రమే కాకుండా కవి, నటుడు, దర్శకుడు, అనువాదకుడు, వాచకుడు- అన్ని రంగాల్లో తన విశిష్టతను చాటి చూపిన ప్రతిభ ఆయన సొంతం.

**స్వీయ -సాహిత్య రచనలు:**

నవస్వరాలు కవితా సంకలనం, విజయ గణపతి శతకం, అమృత బిందువులు, హనుమ శతకం, శ్రీవత్సాంకం స్మృతి కావ్యం. "సమస్యాపూరణం" - 2500 పద్యాలు (ముద్రణలో) " టీఏఎన్ఏ ప్రపంచ పద్యకావ్య పోటీలో ఎంపిక చేసి ఆన్ లైన్ లో ప్రచురించిన కావ్యం "తప్త భారతం తారకరామా శతకం" పూర్తి చేశారు.

**రేడియో,దూరదర్శన్ నుండి ఆడియో, వీడియో, పాఠాలు :**

ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్, మన టీవీ , ద్వారా ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు అనేక రేడియో పాఠాలు, కవితలు, కథనాలు అందించారు.

**సాహిత్యం,నాటకరంగం, సంస్కృతి వేదికల్లో చురుకైన పాత్ర:**

సాహృదయ సాహిత్య సంస్కృతిక వేదిక సాహిత్య సాంస్కృతిక ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుత ఉపాధ్యకునిగా భారతీయ సంస్కృతి, ఇతిహాస గాథలు, వేదోపనిషత్తుల జ్ఞానాన్ని సప్తాహ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన శాస్త్ర-సాంస్కృతిక సారధి.

**నాటక రంగంలో - అద్వితీయ నటన:**

"వేదిక కళల్లో పట్టు" జాతీయస్థాయిలో "మృగమైదానం", " గోగ్రహణం" , "వశీకరణం" వంటి నాటకాలలో నటించి కటక్ నేషనల్ డ్రామా ఫెస్టివల్లో "బెస్ట్ యాక్టర్" , "బెస్ట్ ప్రొడక్షన్" పురస్కారాలు పొందారు. "రంగస్థలం ఆయనకు కళ కాదు %-% సమాజానికి చూపే అద్దం."

**అవార్డులు-గౌరవ పురస్కారాలు:**

తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం - 2013, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2017, నవభారత్ రత్న, "ధర్మనిధి ఉత్తమ పద్యకవితా పురస్కారాలు, ఎన్.టీ.ఆర్. నేషనల్ అవార్డు 2023/24 జన్మభూమి కోఆర్డినేటర్ గా బంగారు పతకం పొందారు.జ్ఞానానికి, సేవకు, సృజనకు ఆయనే ప్రతీక.

**ఇతర సేవా కార్యక్రమాలు:**

సామాజిక-ఆధ్యాత్మిక సేవలు... సెంట్రల్ జైలు, వరంగల్ ఖైదీలకు, సిబ్బందికి "స్ట్రెస్ మేనేజ్ మెంట్ లో శిక్షణ, గ్రామీణ విద్యాభివృద్ధి కార్యక్రమాలు, "శ్రీలేఖ, పోతన విజ్ఞాన పీఠం" , వివిధ సాహిత్య, సాంస్కృతిక సేవాసంస్థలలో ప్రముఖ పాత్ర

**శ్రీవత్సంక స్మారక చారిటబుల్ ట్రస్ట్:**

ఈ సేవా ట్రస్ట్ కు అధ్యక్షుడు గా తన కుమారుని స్మృతిని సేవా రూపంగా మార్చిన మహత్తర దృక్పథం. "ఉపాధ్యాయుడు ఒక వృత్తి కాదు ఒక వ్రతం అనే నమ్మకంతో జీవితమే విద్యార్థులకు అంకితం చేసిన జీవనదీపం డా. ఎన్.వి.ఎన్. చారి. సాహిత్య రసాస్వాదమే కాదు విద్యారంగానికి ఆయన "ఆదర్శం .ఆదరణ కూడా - విభిన్న సేవా కార్యక్రమంలో ఆయన కార్య దీక్షా ధక్షతలను ప్రదర్శించారు. అయిన వివిధ రంగాల్లో బహుముఖంగా అందించిన సేవలు చిరస్మరణీయం. చివరిగా...డా.ఎన్.వీ.ఎన్. చారి... మా అధ్యాపక వర్గానికి అత్యంత సన్నిహిత మిత్రుడు అని చెప్పుకోవటం మా అందరికీ గర్వకారణం. ఈ అసమాన ప్రతిభా మూర్తి, స్నేహానికి, శాంతికి,సహనానికి, సమర్ధ వ్యవహార దక్షతకు పెట్టింది పేరు. అలసట, చిరాకు ,కోపం అనేవి ఆయనలో గత 30 సంవత్సరాల స్నేహంలో నేను చూసి ఉండలేదు. ఆయనకు సర్వదా వందనం. కృతజ్ఞతలు. డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# గిర్జయి గ్రామపంచాయతీలో సర్పంచ్ నామినేషన్ సందడి పెందుర్ అరవింద్ నామినేషన్ దాఖలు



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్జయి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ పదవికి అభ్యర్థిగా పెందుర్ అరవింద్ అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం గ్రామంలో చిన్న పండుగలా జరిగి, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పెద్దలు, యువత పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలు కోసం తీసుకెళ్లిన గ్రామస్తుల తో మంచి స్పందన లభించింది. గ్రామాభివృద్ధి, తాగునీరు, రహదారులు, వసతి సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని పెందుర్ అరవింద్ ఈ సందర్భంలో గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా వాడ్ మెంబర్లు పోయాం లత, దిర్బసి కిషన్, చోహన్ సాకుబాయి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పటేల్ మాడవి మోతీరాం, దేవరి పెందూర్ కిషన్, దేవిదష్, సీతారామ్, దర్మ్, హన్మంతు, దేవరావు, మారుతీ, కృష్ణ, జనార్దన్, అర్జున్, భీంరావ్, ముకుంద్రావు, సురేష్, భీంరావ్, మారుతీ, సంతోష్ తదితరులు ఆయనను ఆశీర్వదిస్తూ మంచి నాయకత్వం అందించాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు మాట్లాడుతూ, గిర్జయి గ్రామంలో అసలు అభివృద్ధి జరగాలంటే ప్రజల మాట వింటూ, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నామని తెలిపారు. అరవింద్ నామినేషన్ దాఖలుతో ఎన్నికల వేడి మరింత పెరిగింది. గ్రామంలోని యువత, మహిళలు, పెద్దలు ఐక్యంగా పాల్గొనడంతో గిర్జయి పంచాయతీలో ఎన్నికల వాతావరణం రసవత్తరంగా మారింది. గ్రామస్థులకు ఒకే అభిప్రాయం అభివృద్ధి కోసం, గ్రామ ప్రగతి కోసం సరైన నాయకుడిని ముందుకు తీసుకురావాలి. గిర్జయి గ్రామ ప్రజలు తెలిపారు.

# వి. ఎన్. జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా సమగ్ర అభివృద్ధిలో విఎన్ పాత్ర మరువలేనిది.

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన మల్లు వెంకట నరసింహారెడ్డి (వి ఎన్) జీవితం స్ఫూర్తిదాయకం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో వియన్ 21 వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో వి. ఎన్. పాత్ర మరువలేనిది అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన కడదాకా కమ్యూనిస్టు పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మహా నాయకుడు విఎన్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకమంది కార్యకర్తలను తయారుచేసి వారిని నాయకత్వం లోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు విఎన్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చీలికలు వచ్చినప్పుడు మొక్కవోని ధైర్యంతో పార్టీని కంటికి రెప్పలా కాపాడిన మహా నాయకుడు విఎన్ అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం వి ఎన్ చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. నలగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టాలని అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా నాగార్జున సాగర్ డ్యాం నిర్మాణం జరిగిందన్నారు. బీబీనగర్ నుండి నడికుడి వరకు రైలు మార్గం నడపాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఏడు దశాబ్దాల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు వి ఎన్ అన్నారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిడా రంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు విఎన్ అన్నారు. పదవుల కోసం ఏనాడు పాపులాడకుండా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సిపిఎం పార్టీ బలమైన పార్టీగా తీర్చిదిద్దడంలో విఎన్ విశేష కృషి చేశారని అన్నారు. నేటికీ నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు నాయకులుగా ఉన్న వారంతా విఎన్ శిష్యులేనని అన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు రాష్ట్ర అధ్యక్షులుగా, పనిచేశారని రాష్ట్రంలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వేలాది మంది ప్రజలను కదిలించి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప పోరాట యోధుడు విఎన్ అన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా చాలాకాలం పని చేశారని ఆయన ఆశయాన్ని నేటి యువత ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మేకన బోయిన శేఖర్ , వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, కొప్పుల రజిత, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ 2 టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, సిపిఎం సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు చిన్న పంగి నరసయ్య, మేకన బోయిన సైదమ్మ, ఎం రాంబాబు, బ త్తుల వెంకన్న, యాతకుల వెంకన్న, సాన బోయిన ఉపేందర్, ఉయ్యాల నగేష్, కంచు గట్ల శ్రీనివాస్, ముక్కెర్ల వెంకన్న, కామల్ల లింగయ్య, ఒట్టే ఎర్రయ్య, సత్యం,యాతాకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల గానం-ఆచంద్ర తారార్కం

### ఘనంగా అమర గాయకుని 104 వ జయంతి వేడుకలు



**అక్షర విజేత సూర్యపేట ప్రతినిధి :** సాంస్కృతి క%శీ% అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 104వ జయంతిని పురస్కరించుకొని, శ్రీ భానుపురి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో పట్టణములోని కార్యాలయంలో బుధవారం ఉదయం ఘంటసాల సినీ గీతాల స్వర విభావరిని నిర్వహించారు. ముందుగా కళావేదిక అధ్యక్షుడు గుండా రమేష్, అతిథులు, గాయకులతో కలిసి ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అందజేశారు. అతిథులుగా హాజరైన దేవాలయ, ధార్మిక సంస్థల నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ మాట్లాడుతూ, తెలుగు సినీ కళామతల్లి దీవెనలతో ఘంటసాల పదివేలు పైగా గీతాలు ఆలపించి సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానం పొందడమే గాక, పలు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించి, ఆ చంద్ర తారార్కంగా కీర్తి పొందారని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఘంటసాల గీతాలను యువ గాయకులు కే హరికృష్ణ, గుండా రమేష్ లు ఆలపించి శ్రోతలను అలరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాభిమానులు ఎన్ సత్తిరెడ్డి, పర్వతం సంధ్యారాణి, కవిత, స్వాతి, ప్రియాంక తదితరులు హాజరైనారు

# డ్రై డే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక 11వ వార్డులో 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, జనాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డెంగ్యూ, వైరల్ ఫీవర్స్ నివారణకు ప్రతి ఇంట్లోనూ వారానికి ఒక్కరోజు డ్రై డే పాటించడం చాలా ముఖ్యం. ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు, ఖాళీ డబ్బాలు, ఉపయోగించిన టైర్లు, ఎసి ట్రేలు, కూలర్ నీరు వంటి చోట్ల దోమలు పెరిగే అవకాశం ఎక్కువ. దీంతో, ప్రజలంతా తమ ఇళ్లలోని నిల్వ నీటిని పూర్తిగా తొలగించి, డ్రై డేలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలి" అని ప్రజలకు సూచించారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి నిల్వ నీటి ప్రదేశాలను పరిశీలించి, దోమల వృద్ధిపై అవగాహన కల్పించారు. ప్రమాదకర ప్రాంతాల్లో బ్లీచింగ్, యాంటీ-లార్వా ద్రావణం పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి, జవాన్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని ప్రజలకు డ్రై డే ప్రాముఖ్యతను వివరించారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ఒకరోజు డ్రై డే పాటిస్తే నెలలోనే దోమల పెరుగుదలకు అడ్డుకట్ట పడుతుంది. పట్టణం ఆరోగ్యంగా



ఉండాలంటే ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొనాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ యేనేపల్లి యాదగిరివార్డ్ అధికారి కె.నరేష్,నరేష్ తదితరులు



పాల్గొన్నారు

# శంషాబాద్ విమానాశ్రయంలో అయ్యప్ప స్వాముల భక్తుల ఆందోళన..








**అక్షర విజేత రాజేంద్రనగర్ :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం మరోసారి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. శంషాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన విమానం 12 గంటలు ఆలస్యం కావడంతో వారు ఆందోళనకు దిగారు. ఇండిగో ఎయిర్లైన్స్ నిర్వాకంతో శంషాబాద్ ఎయిర్పోర్టులో అయ్యప్ప స్వాములు పడిగాపులు పడ్డారు. విమానం ఆలస్యం కావడం.. ఆ సమాచారాన్ని ప్రయాణికులకు చేరవేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడంపై నిరసనకు దిగారు. నిన్న సాయంత్రం హైదరాబాద్ నుంచి కొచ్చి వెళ్లాల్సిన ఇండిగో విమానం ఇప్పటికీ బయలు దేరకపోవడంతో అయ్యప్ప భక్తులు ఆందోళనకు దిగారు. బోర్డింగ్ గేటుకు అడ్డంగా నిలబడిఆందోళనకు దిగిన ఆయ్యప్ప భక్తులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా బుధవారం, గురువారం కూడా శంషాబాద్ నుంచి కేరళకు వెళ్లే విమానం అకస్మాత్తుగా రద్దు కావడంతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇలా ఎలా విమానం రద్దు చేస్తారు?" అంటూ భక్తులు విమానాశ్రయ అధికారులను ప్రశ్నించారు. విమాన రద్దుకు ప్రత్యామ్నాయంగా వెంటనే మరో సర్వీస్ను ఏర్పాటు చేయాలని లేదా ప్రత్యేక విమానాన్ని నడపాలని భక్తులు డిమాండ్ చేశారు. అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ భక్తులను శాంతింపజేయడానికి ప్రయత్నించినప్పటికీ అసౌకర్యం పెరగడంతో విమానాశ్రయంలో కొంతసేపు ఉద్రిక్తత కొనసాగింది. ఇండిగో ఎయిర్లైన్స్ నిర్వాకంతో శంషాబాద్ ఎయిర్పోర్టులో గత మూడు రోజులుగా అయ్యప్ప స్వాములు పడిగాపులు కాస్తున్నారు. విమానం ఆలస్యం కావడం.. ఆ సమాచారాన్ని ప్రయాణికులకు చేరవేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో అయప్ప భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. షెడ్యూల్ ప్రకారం.. బుధవారం ఉదయం 9.40గం. విమానం రావాల్సి ఉన్న విమానం ఎంతకీ రాకపోవడంతో పడిగాపులు పడ్డారు. ఈలోపు ఆలస్యానికి కారణాలను కూడా వివరించలేదు. దీంతో స్వాములు ఆందోళనకు దిగడంతో.. సిబ్బంది సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

# ఏఎస్ రావు నగర్ జోయాలుక్కాస్లో బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో





**అక్షర విజేత,ఎ.ఎస్. రావు నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని ఏఎస్ రావు నగర్ జోయాలుకాస్ బ్రాంచ్ లో ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, 2025 డిసెంబర్ 5 నుండి ఎ.ఎస్. రావు నగర్ లోని తన ఐకానిక్ షోరూమ్లో బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో తెలంగాణను అబ్బురపరచనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన వజ్రాల ఆభరణాలలో హస్తకళ, చక్కదనం మరియు ఆవిష్కరణల మరపురాని వేడుకకు హామీ ఇస్తుంది. ఈ ప్రదర్శనలో విలాసవంతమైన వివాహ సెట్ల నుండి ఆధునిక, దైనందిన మెరుపుల వరకు, కాలాతీత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే డిజైన్లు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకమైన సృష్టి ఇది ప్రదర్శనలో పరిమిత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జోయాలుక్కాస్ మాట్లాడుతూ బిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది. వజ్రాల ఆభరణాల శాశ్వత ఆకర్షణకు మరియు డిజైన్లో పరిపూర్ణత పట్ల మనకున్న మక్కువకు చిహ్నం. మా ప్రయాణంలో ఎ.ఎస్.రావు నగర్కు ప్రత్యేక స్థానం ఉంది పండుగ సీజన్లో నిర్వహించే ఈ ప్రదర్శన: అందం. వ్యక్తిత్వం మరియు నైపుణ్యాన్ని ఉత్తమంగా ప్రతిబింబించే డిజైన్లను కనుగొనడానికి వినియోగదారులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన కాలంలో రూ 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలను కొనుగోలు చేసే వినియోగదారులు ప్రతి కొనుగోలుతో ఉచిత బంగారు నాణెం అందుకుంటారు. ఇది షాపింగ్ అనుభవాన్ని మరింత ఉత్తేజపరుస్తుంది. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో డిసెంబర్ 21, 2025 వరకు ఎ.ఎస్. రావు నగర్ లో జోయ్ అలుక్కా షో రూమ్ లో ప్రత్యేకంగా జరుగుతుంది. సందర్శకులు ఇక్కడ అందమైన వజ్రాల ప్రపంచాన్ని అనుభవించవచ్చు ప్రతి ఆభరణం లగ్జరీ శృంగారం మరియు కలకాలం నిలిచిపోరని అందం యొక్క కథ ను చెబుతుంది.

# గణపురంలో 11వ వార్డు కుటుంబసభ్యులు ఏకగ్రీవ సంబరాలు





**అక్షర విజేత, గణపురం:** గణపురంమండల కేంద్రంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా 14 వార్డ్ నెంబర్లకు గాను మూడు వార్డ్ నెంబర్లు ఏకగ్రీవం కాగా 11వ వార్డు నెంబర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గండ్ర సత్యనారాయణ రావు వీరాభిమాని పసునూటి సౌమ్య శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో 11వ వార్డులోని ఓటర్లు తమ వార్డ్ నెంబర్లకు సంతోషంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి సంబరాలుఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు 11 వ వార్డులోని సభ్యులందరూ పాల్గొని తమ యొక్క విజయాన్ని టపాసులు కాలుస్తూ విజయాన్ని సంతోషంగా జరిపారు. ఈ సందర్భంగా 11వ వార్డు మెంబర్ పసునుటి సౌమ్య శంకర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాసులను తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని వార్డు సభ్యులను కోరారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ ఈటల రాజేందర్

**అక్షర విజేత, జవహర్ నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై నేడు పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీ ఈటల రాజేందర్ 40 లక్షల ఓటర్లతో 70 లక్షల జనాభా కలిగిన మల్కాజిగిరి






పార్లమెంట్ లోని జవహర్ నగర్ లో 40 ఏండ్ల కిందట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు అప్పుడు ఒకటి రెండు చెత్త వాహనాలు వచ్చి చెత్త వేసేవి కానీ ఇవాళ 10వేల టన్నుల చెత్తను ఒకే చోట వేస్తున్నారు. 30 కి.మీ. చుట్టూ అక్కడ నివసిస్తున్న లక్షల మంది ప్రజలు డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన, కీటకాల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఒకే చోట ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఉండొద్దని 1.5 కోట్ల జనాభా ఉన్నా హైదరాబాద్ నగరంలో నాలుగు మూలల డంపిగ్ యార్డులు ఏర్పాటు చేయాలని 2017 నుండి చాలాసార్లు చెన్నైలో ఉన్న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. అయినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చూపలేదు. పర్యావరణ శాఖ మంత్రి ఈ సమస్యను వారి దృష్టిలో పెట్టుకొని ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును త్వరగా అమలు చేసి మా జవహర్ నగర్ మరియు చుట్టూ ప్రాంతాల ప్రజలను ఈ సమస్య నుండి దూరం చేయాలని వేడుకుంటున్నాను అని ఎంపీ ఈటల రాజేందర్అన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు

పోలీస్ కమిషనర్ ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం:-** ఈ నెల 11 నుండినిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత పోలింగ్ జరిగే కొణిజర్ల, రఘునాధపాలెం, బోనకల్లు, వైరా, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ది.09.12.2025 సాయంత్రం 5:00 గంటల నుండి ది. 11.12.2025 న ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ప్రకటించే వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయబ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు హెూంగార్డులు మరియు ఎస్ పి వో లకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

1. ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం.
2. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు,తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం.
3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.
4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం.
5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ఆధ్యాత్మికత మహెూత్సవమే సమ్మక్క సారక్క జాతర

సమ్మక్క-సారక్క మహాజాతరకు 3 రోజులు సాధారణ సెలవు ప్రకటించాలని

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి



**అక్షరవిజేత,రాయికల్ :** 2026 జనవరి 29, 30, 31 తేదీలలో జరగనున్న సమ్మక్క%-%సారలమ్మ మహాజాతరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు సాధారణ సెలవులుగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల కు ఒకసారి జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క%-%సారక్క జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జీవం పోసే ఆధ్యాత్మిక మహెూత్సవమని, ఈ జాతరలో తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కోటి మందికి పైగా భక్తులు పాల్గొంటారని, ఇది రాష్ట్ర సామాజిక ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబాలతో సహా ప్రజలు ఈ జాతరలో పాల్గొనడానికి ముందుగానే ఏర్పాట్లు చేసుకొంటారని, పని%-%వ్యవహారాలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం మూడు రోజులు సాధారణ సెలవు ప్రకటించాలని, ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించినట్లుగా, రాష్ట్ర సంప్రదాయాలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను ప్రతిబింబించినట్లుగా ఉంటుందని తెలిపారు. సమ్మక్క%-%సారక్క జాతర పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వాసం, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకుంటుందని వేల్పుల స్వామి యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్భయంగా ఓటు వేయండి

కృష్ణ ఎస్ ఐ యండి నవీద్



**అక్షర విజేత :**కృష్ణ మండలకేంద్రంలో ఓటర్లకు రాక్షణగా మీ వెంటే మీ పోలీస్ ఉంటారు పోటీచేసే అభ్యర్థులు పరస్పర వివాదాలకు దూరంగా ఉండాలని శాంతియూత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ప్రతి గ్రామస్తులు ప్రజలు పోలీసులకు సహకరించగలరు అని నిబంధనలు ఉలఘీస్తే కఠిన చర్యలు తప్పవు అని మండల ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే దయాల 100కు ఫోన్ చేయాలని 24/7ఫోన్ ప్రజల వెంటే ఉంటాము అని ఓటర్లకు పోలీస్ శాఖ ఎల్లా వేళలా రక్షణ కల్పిస్తుందని కృష్ణ పోలీస్ ఎస్ఐ నవీద్ తెలిపారు


# 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు అక్షర విజేత :** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన ముంతాజ్ బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ శుక్రవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిక్షపతి, ఇమ్రాన్, సాయినాథ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# వీరాపుర్ గ్రామాన్ని "ఉత్తమ గ్రామపంచాయతీ"గా నిలపాలి

పోటీలేని ఏకగ్రీవ సర్పంచ్ కు ఘన సన్మానం



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో డిండిగాల గంగు రామస్వామిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనందున రాయికల్ మండల గౌడ సంఘ నాయకులు శుక్రవారం వీరాపూర్ గ్రామంలోని సర్పంచ్ స్వగృహంలో ఏకగ్రీవ ఎన్నికైన దిండిగాల గంగు రామస్వామి లను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని, గ్రామ ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని సంఘ నాయకులు కోరారు. అనంతరం నూతన సర్పంచ్ గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాట్లాడుతూ గతంలో మేము రెండుసార్లు గెలుపొంది అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రస్తుతం కూడా గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయిగౌడ్, ఉపాధ్యక్షులు కొత్తకొండ లింగమగౌడ్, ప్రధాన కార్యదర్శి బొంగోని భూమాగౌడ్, గౌడ, నాయకులు కైరి ముత్తయ్య గౌడ్, బత్తిని రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
శనివారం-06-డిసెంబర్-2025

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కష్టపడితేనే ఫలితాలు వస్తాయి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**అక్షర విజేత ఖమ్మం:-** కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ. ప్రతిపక్షాలు తమ ఉనికి కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేయాలని నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ బలంగా ఉండాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలతోనే పునాది పడాలని అన్నారు. బ్లాక్ స్థాయిలో పనిచేసే నాయకులను కార్యకర్తలను జిల్లా నాయకత్వం మరియు మంత్రులు గమనిస్తున్నారని కష్టపడే వారిని తప్పకుండా వారు గుర్తిస్తారని అన్నారు. మొదటి విడతలో పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా ను గుర్తించి వారి ఓట్లు కూడా రాబట్టాలని సూచించారు. అదేవిధంగా రెండవ, మూడవ విడత పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో లోకల్ గా చర్చలు జరుపుకొని ఏకగ్రీవాలకు ప్రాధాన్యత నివ్వాలని అందుకు జిల్లా నాయకత్వ సహాయ సహకారాలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు టిపిసిసి ఆదేశానుసారం గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు మండలాల్లో మండల అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# చిరంజీవి ని దీవించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సాయి ప్రభాత్ నగర్ అభయా టౌన్ షిప్ కి చెందిన టీజీ 24 రిపోర్టర్ కాసోజు శ్రీధర్ నాగరాణి వార్ల కుమారుడు' జీవాన్ష్' మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిరంజీవి ని నిండు నూరేళ్లు దీర్ఘాయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలి అని ఆశీర్వధించి భగవంతుణ్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అన్నప్రాసన



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలం శివాజీ నగర్ వడ్డెర కాలనీ గ్రామంలో శుక్రవారం రోజున అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్ర టీచర్ బియ్యని సుజాత బోదాసు నక్షత్ర అనే పాపకు అన్నప్రాసన చేశారు . ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ అన్ని రకాల చిరుధాన్యాలతో మెత్తగా వండి జావా రూపంలోనూ, కేంద్రంలోఇచ్చే బాలామృతమును కూడ తినిపించాలని పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కురుమల అభివృద్ధికి కృషి

కురుమ సంఘాల బలోపేతానికి చర్యలు

జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తా

మెదక్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బీస గోపాల్



**అక్షరవిజేత,పాపన్నపేట :** కురుమల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మెదక్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బీస గోపాల్ పేర్కొన్నారు. కురుమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనందుకు గాను మిన్పూర్ గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు సాహెబ్ గారి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి అంతగోని గోపాల్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శుక్రవారం వారి సంఘం భవనంలో ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గాని సమస్యలను పరిష్కరించి కురుమల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో కురుమ సంఘాల బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి కురుమల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తోపాటు మండల కురుమ సంఘం అధ్యక్షులు కర్రోల కృష్ణమూర్తి, కులస్తులు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,సైన్సు అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు కుమార్తె త్రిషమణికంఠ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి మంత్రికి,కుమార్తె కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

అభినందించిన కోచ్ ఓలేటి సాంబమూర్తి, సాహితీ కళాశాల యాజమాన్యం

ఈనెల 25 నుండి చెన్నైలో జరగే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది






**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని కోచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**క్రీడాకారిణి గద్దల సిరి మాట్లాడుతూ...**

జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం నా కల అని, ఆదే అవకాశం రానే వచ్చిందన్నారు. ఇది ఒక గొప్ప గౌరవంగా భావిస్తానని, అందుకు మా కోచ్ సాంబమూర్తికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. దీనికి కృషి, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ లు మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# భూతాయి (బి) గ్రామపంచాయతీలో సర్పంచ్ నామినేషన్ రాథోడ్ వనిత నామినేషన్ దాఖలు



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని భూతాయి (బి) గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి రాథోడ్ వనిత నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో శాంతియుతంగా, ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, రాథోడ్ వనిత గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్న నాయకురాలని, గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండటంతో, ఆమె అభ్యర్థిత్వానికి గ్రామం తరఫున మంచి మద్దతు లభిస్తుందని వెల్లడించారు. గ్రామంలోని తాగునీటి సమస్య పరిష్కారం, రహదారి మరమ్మత్తులు, మహిళా సంక్షేమ పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు, వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, పనిచేస్తానని రాథోడ్ వనిత తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి వెంగళ విజయ్ ఎన్నికల ప్రచారం ప్రారంభం





**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేసిన వెంగళ విజయ్ స్థానిక పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడమైనది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందుపట్ల నరసింహారెడ్డి, పెరుమాండ్ల పరుశరాములు, వైనాల సాంబయ్య, చేరాల రోహిత్,మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ, వైనాల వంశీ, వెంగళ సహదేవ్, దుబాయ్ శీను తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ ఇసుక రవాణా టిప్పర్ సీజ్




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామ శివారులోని టై రోడ్ లో శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేసే సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక టిప్పర్ ను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. అనుమతులు లేకుండా మాన్వి నుండి సైదాపూర్ తరలిస్తున్నాడని ఆ టిప్పర్ను స్టేషన్ కి తరలించి డ్రైవర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

# సాంప్రదాయ భౌతిక మరియు జీవ సంబంధ పద్ధతుల ద్వారా సుస్థిర నేల ఆరోగ్యం వైపు అడుగులు వేస్తున్న బీసీఐ గ్రామాలు





**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండలం పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ( డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్)ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో లో ఉత్తమ పత్తి యాజమాన్య పథకం లో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవంను పురస్కరించుకుని రైతుల్లో నేల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫీసిలిటీటర్ వంగ రఘు మాట్లాడుతూ, పంటల పెరుగుదలలో నేల కీలక పాత్ర వహిస్తుందని, అధిక రసాయనాల వినియోగం, నేలకొత, నీటి కొరత, పంటఅవశేషాలుకాల్చడం, వంటి కారణాల వల్ల భూసారం క్షీణిస్తున్నదని స్థిరమైన వ్యవసాయానికి భూసార పరీక్షలు, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, 4%=% ఎరువు విధానం అనుసరించడం అత్యవసరమని,రైతులు నేల ఆరోగ్యం కాపాడాలంటే భూసార పరీక్ష నిర్వహించి సూచించిన మోతాదులో ఎరువుల వాడకం చేయాలని, సాంప్రదాయ భౌతిక/యాంత్రిక జీవ సంబంధ పద్ధతులు పాటించాలని చిత్ర పటంవేసి చూపిస్తూ వివరించడం జరిగింది.కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ బి.రాజేందర్ మాట్లాడుతూ రైతులకు నీటి%-%నేల సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య కార్డుల ఆధారంగా పంటల కోసం అవసరమైన ఎరువుల మోతాదు నిర్ణయించుకోవాలని సూచించారు.రైతులు ఆరోగ్యవంతమైన నేలలు ఆరోగ్యామైన పల్లెలు, పట్టణాలను పునర్దరించాలని నీనదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్తమ పత్తి యాజమాన్య సిబ్బంది రావుల లత,అక్కిపల్లి మౌనిక, స్థానిక రైతులు,రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి కొమరం భీం కాలనీ ఆదివాసీల సన్మానం





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** అదిలాబాద్ జిల్లా కేంద్రం లోనీ ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో, తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కిఅదిలాబాద్ శాసనసభ్యులుపాయల్ శంకర్ మాట్లాడుతూ,అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం కొమరం భీం కాలనీలో 20,సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న,ఆదివాసులకు ఇంటి స్థలాలకు పట్టాలు మరియు కరెంటు, నీళ్లు, విద్య, వైద్య, సౌకర్యాలు కల్పించాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. అందులో భాగంగా,కొమరం భీం కాలనీ నిర్వహణ కమిటీ గ్రామ అభివృద్ధి కమిటీ కొమరం భీమ్ కాలనీ వాసులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలుతెలియజేస్తూ,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీ కొమురం భీం కాలనీ మరియు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు జిల్లా కలెక్టర్ కి చెప్పి, ఆదివాసుల సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.కొమురం భీం కాలనీ ఆదివాసీల తరఫున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వార్డ్ మెంబర్ గా దీవించండి

నాలుగో వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా దానప్ప గారి యాదగిరి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామ పంచాయతీ నాలుగో వార్డ్ అభ్యర్థి యాదగిరిని దీవించండి , వార్డు అభివృద్ధికి పథకంలో నడిపిస్తానని స్వతంత్ర అభ్యర్థి దానప్ప గారి యాదగిరి అన్నారు, మహేశ్వరం గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్గా స్వతంత్ర అభ్యర్థి దానప్ప గారి యాదగిరి నామినేషన్ దాఖలు చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో దానప్ప గారి వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు,

# నమ్మకానికి విశ్వాసానికి మారుపేరు పోతు భాస్కర్





తుది శ్వాస వరకు దామన్న చూపిన బాటలోనే పయనిస్తాం

అవకాశం వస్తే భాస్కర్ ను జెడ్పి చైర్మన్ ను చేస్తాం

బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మాజీ మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు శైలేందేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డివ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గత 40 యేళ్ళుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రివర్యులు దివంగత నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అనుచరుడిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేయడంతో పాటు భాస్కర్ గారి నివాసంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పోతు బాస్కర్ నేను ఒకే మనస్తత్వంతో ముందుకు పోతున్నామన్నారు. దామన్న నాయకత్వంలో నాటి నుంచి నేటి వరకు రక్తం పంచుకొని పుట్టకున్న రక్తమిచ్చే సోదరులెక్క దామన్నతో తుది శ్వాస వరకు దామన్న నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలకు అండగా ఉంటూ ఏ పదవి ఆశించకుండా దామన్న శ్రేయస్సు కోసం పని చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మార్కెట్ చైర్మన్లను వేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్కు కమిటి జాబితాను పంపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు కోరగా తామంతా ఆలోచన చేశామన్నారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నీ అబినందిస్తానికి మేమంతా వెళ్ళగా ప్రోటోకాల్ ఉండాలంటే ఎమ్మెల్యే లేదు కాబట్టి తనను మార్కెట్ చైర్మన్ గా ఛేయాలని దామన్న సూచించినట్లు తెలిపారు. కేవలం ప్రోటోకాల్ గురించి ప్రస్తావన రావడంతో వారంతా దృఢంగా తనను మార్కెట్ చైర్మ న్ను చేయాలని నిర్ణయించారనారు. ఈ పదవిని కోటి రూపాయలకు కొనుగోలు చేసేందుకు కుడా కొందరు మిత్రులు తయారైనా దామన్న నాయకత్వంలో నాకు వచ్చిందన్నారు. కొందరు దుర్మార్గుల పోతు భాస్కర్ పేరు పెట్టడంతో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల వద్ద బాస్కర్ చెప్పారు నాకు పదవులు వద్దని తాము దామన్నతోనే ఉంటామని చెప్పి మేమంతా దామన్న నాయకత్వంలో ఒక టీంగా ఉండి తనకు మార్కెట్ చైర్మన్గా అవకాశం అందించినట్లు గుర్తు చేశారు. 40 సంవత్సరాలుగా ఎలా కలసి కట్టుగా పని చేసుకుంటూ వస్తున్నామో అలాగే కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ దామన్న బౌతికంగా లేకున్నా ఆయన అందించిన ఆదర్శాలను స్పూర్తిగా తీసుకొని పని చేస్తామన్నారు. ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ నాన్న దామోదర్ రెడ్డి గారు, వేణాన్న, భాస్కరన్నలు మనుషులు వేరైనా ముగ్గురు ఒకే ఆత్మగా ఉన్నారని అన్నారు. నాన్నగారి మాట జవ దాటకుండా ఈ ఇద్దరిపై ఎవరెన్ని చెప్పినా వారు నా ఆత్మీయులని కట్ చేశారన్నారు. మా కుటుంబంలో ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఉమ్మడి కుటుంబంగా ఉన్నామని ఇప్పుడు కూడా అదే కొనసాగిస్తామన్నారు. రాజకీయాల్లో దామన్న అందరి గురించి ఆలోచన చేసిన తన కుటుంబం గురించి ఆలోచన చేయలేదని తన కుటుంబం అంటే వేణాన్న భాస్కరన్న అని అన్నారు. వేణారెడ్డికి ఒక పదవి వచ్చింది భాస్కర్కు కూడా ఏదో ఒకటి చేయ్యాలని దామన్న తలచారని దేవుడి ఆశీస్సులతో తప్పకుండా బాస్కరన్నకు పదవి వస్తుందన్నారు. నాన్న చనిపోయిన నాటి నుంచి గతంలో ఎలా ఉన్నారో ఇప్పుడు' కూడా నాతో అలాగే ఉన్నారని పెద్దన్నలుగా ఉండి అన్ని విషయాల్లో సలహాలు ఇస్తూ నాకు అన్నలు లేని లోటు దామన్న లేని లోటు వీరిలో చూసుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున దామన్న కొట్లాడినట్లు భాస్కరన్న కోసం కూడా కార్యకర్తల తరపున కొట్లాడి అవకాశం వస్తే జిల్లా పరిషత్ చైర్మ న్ ను చేస్తానన్నారు.

# భూతాయి (కే) గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం

మాడవి సింధు భర్త జైతు సర్పంచ్‌గా ఘన విజయం.

గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా ఏకగ్రీవ ఎన్నిక.




**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని భూతాయి (కే) గ్రామంలో ప్రజాస్వామ్య పండుగలా సర్పంచ్ ఏకగ్రీవంగా జరిగాయి. గ్రామ ప్రజల ఏకగ్రీవ నిర్ణయంతో మాడవి సింధు సర్పంచ్‌గా ఎన్నుకోబడటం గ్రామంలో సర్వత్ర శుభాకాంక్షల వాతావరణాన్ని నెలకొల్పింది. ఆమె సామాజిక సేవా పట్ల ఉన్న అంకిత భావం, గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అందించిన సహకారం, ప్రజలతో అనుబంధయఈ అన్ని కారణాల వల్ల గ్రామ ప్రజలు ఒక్కటై ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్‌గా పోయాం భీంరావ్ సర్పంచ్‌తో కలిసి గ్రామ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పోయాం భీంరావ్ ఉప సర్పంచ్ అన్ని పనులను బాధ్యతగా ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యాచరణలో ఏ ఒక్కరు వెనుకబడకుండా అందరి అభిప్రాయాలను వినిపిస్తూ, పారదర్శకంగా పనిచేస్తాను అన్నారు. గ్రామ అభివృద్ధికి సిద్ధమైన వార్డు సభ్యులు సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామాభివృద్ధిలో భాగస్వాములైన వాడ్ మెంబర్స్ టీ. కళ బాయి,పి. రత్న మాల,జి. విమల బాయి,టీ. చందు,టీ. చంపంత్ రావ్, ప్రతి వాడులో ప్రాథమిక వసతులు, శుద్ధినీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ, అంగన్‌వాడీ సౌకర్యాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని పని చేస్తామని వారు హామీ ఇచ్చారు. సామాజిక నాయకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం.భూతాయి (కే) గ్రామంలో ఏర్పడిన కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, నాయకులు, యువత హాజరయ్యారు. గ్రామంలో ఐక్యతా భావన, సామరస్యత స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ తొడసం మారుతీ,పటేల్ తొడసం వినాయక రావ్,దేవరి దుర్వ నాగోరావ్, మహాజన్ మాడవి సంతోష్, యూత్ ప్రాసిడెంట్ తడసాం విశ్వనాథ్, మధు, నగేష్ మారుతీ, మంతు, మారజీ, అర్జున్, లక్ష్మణ్, కళ్యాణ్, జగన్, రమేష్, ఆనంద్ రావ్, నాగోరావ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని సింధు భర్త జైతు ని అభినందించారు. సర్పంచ్ మాడవి సింధు భర్త జైతు మాట్లాడుతు గ్రామ ప్రజలు నాపై చూపిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు. భూతాయి (కే) గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు ఎటువంటి రాజీ లేకుండా, పారదర్శకంగా, గ్రామ ప్రజల సహకారంతో పనిచేస్తాను. మహిళల సాధికారత, యువత అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదల, పేదల సంక్షేమం మా ప్రధాన లక్ష్యాలు అని తెలిపారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం.ఏకగ్రీవ ఎన్నికలో గ్రామం మొత్తం పండుగలా మారింది. ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త నాయకత్వం రాగానే గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తుందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి

చిన్న గోల్కొంద గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ పటేల్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** చిన్న గోల్కొంద గ్రామంలో ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చిన్న గోల్కొంద రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ పటేల్ అన్నారు. శుక్రవారం చిన్న కోల్కొంద గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ విశాల సంగమేశ్వర్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ, గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలు త్రాగేందుకు మంచి నీటి సౌకర్యం కల్పిస్తానని అన్నారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామంలో అరువులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తామని, అర్హులకు నూతన రేషన్ కార్డులను అందిస్తామని, పెన్షన్లను ఇప్పిస్తామని అన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు మరింత సేవలు అందిస్తా

చీమల దరి గ్రామ సర్పంచ్ ఎల్లకొండ కల్పన హరీష్ కుమార్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** చీమలదరి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత సేవలు అందిస్తానని చీమల దరి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్లకొండ కల్పన హరీష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం చీమల దరి నూతన సర్పంచి ఎల్లకొండ కల్పన హరీష్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవలందించి ప్రజల మన్ననలను పొందుతానని ఆమె వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గ్రామస్తులందరూ సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి

తొలివిడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిసెంబర్ 8న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి

డిసెంబర్ 11 న ఎన్నికలు జరిగే మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** మొదటి విడత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మొదటి విడత ఎన్నికలు జరిగే రేవల్లి మండలాన్ని సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. తుది జాబితాలో నిలిచిన పోటీ చేసే అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులను తెలియచేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. 8వ తేదీన పోలింగ్ సిబ్బందికి మండల కార్యాలయాల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే పోలింగ్ సిబ్బంది నుండి ఫారం 17, డ్యూటీ ఆర్డర్ కాపీ చూసి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వెనకాల ఖచ్చితంగా రిటర్నింగ్ అధికారి సంతకం ఉండాలని లేనిపక్షంలో ఓటు చెల్లదన్నారు. సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ చేశారా? ఎంతమంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పరిశీలించారు. సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పంపిస్తే ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ జారీచేసినట్లు మార్క్ చేశారా లేదా అని తనిఖీ చేశారు. డిసెంబర్ 11న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు, రూట్ వారిగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అప్రమత్తం చేశారు. ఎన్నికలు పూర్తి అయి ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్ లో అప్పగించే వరకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ. కీర్తన, తహసిల్దార్ లక్ష్మీ, ఎంపీఓ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్!




**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాజి పేట వెంకటేశ్వర్ మరియు 12 మంది వార్డు సభ్యులు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు భారీ ర్యాలీ ఊరేగింపుతో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ శివంపేట గ్రామానికి సర్పంచ్ గా రాజి పేట వెంకటేశ్వర్ మరియు 12 మందివార్డు సభ్యులను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని శివంపేట గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 7న నవ కలశ పూజ అయ్యప్ప పడి పూజా మహోత్సవం

దీక్షాధారణ స్వాములు పాల్గొని విజయవంతం చేయాలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈ నెల 7న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిలయర్స్ ట్రెండ్స్ ఎదురు సందులో నిర్వహించే నవ కలశ పూజ, అయ్యప్ప పడి పూజా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు గుండా వెంకన్న (సుమన్), గోపారపు రాజు, బొల్లం సురేష్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక శబరి నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు నవ కలశపూజ, అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి ఆహ్వానించి మాట్లాడారు. ఈ నెల 7న సాయంత్రం 5.30 నిమిషాలకు నిర్వహించే ఈ పూజా కార్యక్రమాలకు అన్ని మాలధారణ స్వాములు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి రాము, యాట సతీష్, బి.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాథోడ్ కిషోర్



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని,చందు నాయక్ తండా ,నుంచి సర్పంచ్ అభ్యర్థి గా రాథోడ్ కిషోర్ తండ్రి పేరు రంజిత్, గ్రామ ప్రజల తో కలిసి,తన నామినేషన్ ను వేశారు. ఈ నేపథ్యం లో గ్రామ ప్రజల తో మాట్లాడుతూ,గ్రామ పంచాయితి ని అభివృద్ధి చేసి, మెరుగైన సేవలు అందిస్తానని,తెలిపారు. గ్రామస్తులు తనకు పూర్తి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిర్జయి గ్రామపంచాయతీ ఉమాడా (బి)లో చౌహాన్ అజేయ్ సింగ్ సర్పంచ్ నామినేషన్



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్జయి గ్రామపంచాయతీ ఉమాడా (బి) గ్రామ సర్పంచ్ పదవికి చౌహాన్ అజేయ్ సింగ్ నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల దృష్టి పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో అజేయ్ సింగ్ ముందుకు రావడం గ్రామస్థులను ఆకట్టుకుంది. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును తెలియజేశారు. వాడ్ మెంబర్ పరమేశ్వర్, నాగోరావ్, భీంరావ్ తదితరులు పాల్గొని, అజేయ్ సింగ్ అభ్యర్థిత్వానికి మద్దతు,ప్రకటించారు. గ్రామం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగేందుకు యువత మహిళలు ఒకే మాటతో మద్దతు తెలిపారు.

# ఏడుపాయల వనదుర్గను దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్




**అక్షరవిజేత,పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులకు ఆలయ వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.ఏడుపాయల గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండితులు ఆలయ మర్యాదలతో పరిశీలకులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఆలయ కార్య నిర్వాహకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటుకు కృషి

గ్రామస్తులందరికీ ఉపయోగ పడే విధంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు

మైనారిటీల స్మశాన వాటికకు ప్రహరీ గోడ ఏర్పాటు

మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి

అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు శ్రవణ్ కుమార్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటుకు కృషి చేస్తానని అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అమ్రాది కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు శ్రవణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నన్ను సర్పంచ్ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల ఏర్పాటు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్ల ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి గల్లీకి వీధి దీపాలు ఉండే విధంగా చూస్తానని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేందుకు కృషి చేస్తానని, నూతన రేషన్ కార్డులను ఇప్పిస్తానని, అర్హులకు నూతన పెన్షన్లు ఇప్పిస్తానని అన్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మిస్తానని, పాఠశాలలో మౌలిక వస్తువులను కల్పిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న యువకులు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామస్తులందరికీ ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా వివరించారు. మైనారిటీల స్మశాన వాటికకు ప్రహరీ గోడను నిర్మిస్తానని, స్మశాన వాటికలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామం మధ్యలో ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభాలను తొలగించి వాటిని గ్రామం వెలుపల నుండి ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూస్తానని అన్నారు.

# దూలపల్లిలో అయ్యప్ప మహా పడి పూజలో శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ,"దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుంది. అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి పడి పూజ చేయడం ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.దూలపల్లిలో భక్తి పర్వదినంలా సాగిన ఈ మహా పడి పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, మాజీ కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బర్మ ప్రవీణ్, దుండిగల్ మున్సిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు గంగయోల వెంకటేష్,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చందు నాయక్ తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ నామినేషన్ పి. కవిందర్, వాడ్ సభ్యురాలు పి. అనిత నామినేషన్ దాఖలు




**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని చందు నాయక్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పి. కవిందర్ నామినేషన్ దాఖలు చేశారు. అదే గ్రామంలో 6వ వాడ్ సభ్యురాలిగా పి. అనిత కూడా నామినేషన్ వేసింది. నామినేషన్ కార్యక్రమం గ్రామ ప్రజలు, యువత, మహిళల సమక్షంలో ఉత్సాహభరితంగా జరిగింది. సర్పంచ్ అభ్యర్థి పి. కవిందర్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు, విద్యా సదుపాయాల మెరుగుదల, తండాలో ఆరోగ్య సేవల పెంపు, మహిళా సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల మద్దతుతో అభివృద్ధి దిశగా ముందుకు సాగడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. 6వ వాడ్ మెంబర్ అభ్యర్థి పి. అనిత మాట్లాడుతూ వాడ్ సమస్యలను గుర్తించి, పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, మహిళల అభివృద్ధి, పరిశుభ్రత పనులపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు.

# ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు మరింత సేవలు అందిస్తా

గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తా

అమ్రాది ఖుర్దు గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అమ్రాది ఖుర్దు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత సేవలు అందిస్తానని అమ్రాది ఖుర్దు గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం అమ్రాది ఖుర్దు నూతన ఏకగ్రీవ సర్పంచ్ పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ మంచినీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూస్తానని, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు రాజకీయాలకతీతంగా సేవలందించి ప్రజల మన్ననలను పొందుతానని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గ్రామస్తులందరూ సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.

# కొలనుగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బండ రాజు

ప్రజాశీర్వాదం కోరుతున్న అంకితభావంతో పని చేస్తాను

యువ నాయకుడు.బండ రాజు



**అక్షర విజేత మహేశ్వర :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం, కొలనుగూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బండ రాజు గ్రామ ప్రజల ఆశీర్వాదాలను కోరుతున్నారు.గ్రామంపై సంపూర్ణ అవగాహన కలిగిన యువకుడిగా, గ్రామ అభివృద్ధికి పలు విధాలుగా సేవలు చేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు.చదువుకున్న వ్యక్తిగా,కులమత భేదాలు లేని వాతావరణాన్ని గ్రామంలో నెలకొల్పడానికి కృషి చేస్తానని,గ్రామపంచాయతీ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బండ రాజు చెప్పారు.మన కొలనుగూడ గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఇంకా అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను.ఎల్లప్పుడూ మీ గురించి ఆలోచించే వ్యక్తిని.నాకు మీ ఆశీర్వాదం, మద్దతు ఇవ్వండి,అని ఆయన గ్రామ ప్రజలను కోరారు. బండ రాజు కొలనుగూడ , గ్రామ సర్పంచ్ అభ్యర్థి,ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బండ వేణుగోపాల్, మహేందర్, మల్లేష్, సలీం,దేవేందర్, రామకృష్ణ,చంద్రశేఖర్, శంకర్, జంగయ్య,ట్రాక్టర్ మల్లేష్,రజనీకాంత్,బన్నీ, మధు, శివ, రాకేష్, ,తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి పద్మశాలి నిత్య అన్న దానం సత్రం కోశాధికారి గా ఎన్నిక



**అక్షర విజేత, దేవరకొండ :** పద్మశాలి నిత్య అన్నదాన సత్రం తిరుపతి కోశాధికారిగా దేవరకొండ పట్టణానికి చెందిన దేవరకొండ పట్టణా ని కి చెందిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య ఎన్నికైనారు ఈ సందర్భంగా శిరందాసు కృష్ణయ్య ను అఖిలభారత నిత్య అన్నదాన సత్రాల మార్గదర్శకులు శ్రీశైలం దేవస్థానం ట్రస్టు మెంబర్ పెద్దలు చిలువేరు కాశీనాథ్ బంధు మిత్రులు స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో పాపన్నపేట-నాగసానిపల్లి కి బహుమతులు





**అక్షరవిజేత,పాపన్నపేట :** జిల్లా కేంద్రమైన మెదక్ లో నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ లో మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల - నాగసానిపల్లి ఉన్నత పాఠశాలలకు బహుమతులు దక్కాయి. పాపన్నపేట ఉన్నత పాఠశాల నుండి నాలుగు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా రెండు బహుమతులను గెలుచుకున్నాయి. సృజనాత్మక గణిత నమూనా జూనియర్ విభాగంలో వై అభిలాష్ జిల్లాస్థాయిలో రెండవ బహుమతి దక్కించుకోగా, గైడ్ టీచరుగా ఎస్ రవికాంత్ వ్యవహరించారు. హెల్త్ అండ్ హైజిన్ సీనియర్ విభాగంలో జిల్లాస్థాయిలో ఎం దీక్షిత రెండవ బహుమతి దక్కించుకోగా, గైడ్ టీచరుగా ఇందిరా వ్యవహరించారు. జిల్లాస్థాయిలో రెండు బహుమతులు దక్కించుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ను ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు అభినందించారు. నాగసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి హర్షిణి జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి ఉన్నతాధికారులతో బహుమతి అందుకున్నారు.

# చింతల్ సాంగి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పరిధిలోని చింతల్ సాంగి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి కొడప పద్మ భర్త జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ ప్రజల ఏకాభిప్రాయంతో, గ్రామాభివృద్ధి పట్ల ఆమె చూపిన కృషిని గుర్తించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా చింతల్ సాంగి పటేల్ కొడప భీంరావ్, నాన్నపల్లి పటేల్ సిడం సుభాష్, మడగూడ పటేల్ గేడం లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామం ఐక్యంగా ముందుకు చింతల్ సాగి, గ్రామపంచాయతీ అభివృద్ధి దిశగా కీలక నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. యువ నాయకులు సుభాష్, కృష్ణ, జగదీష్, ప్రకాశ్ కూడా పద్మ ను స్వాగతిస్తూ గ్రామ అభ్యున్నతికి కలిసి పని చేస్తామని తెలిపారు. కొడప పద్మ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామంలో మౌలిక వసతులు, తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటామని కొత్త సర్పంచ్ వెల్లడించారు. చింతల్ సాంగి గ్రామ ప్రజల ఐక్యతకు ఈ ఏకగ్రీవ నిర్ణయం మరో నిదర్శనంగా నిలిచింది.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో ముందుకు వచ్చిన యువకిరణం

నేదునూర్ లో 21 ఏళ్ల యువకుడు నామినేషన్ దాఖలు చేశారు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నేదునూర్ గ్రామంలో 21 ఏళ్ల యువకుడు కార్తికేయన్ అలియాస్ సందీప్ 7వ వార్డ్‌కు నామినేషన్ దాఖలు చేయడం గ్రామస్థులలో చర్చనీయాంశంగా మారింది. అత్యల్ప వయసులోనే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా సందీప్ నిరూపిస్తున్న వినూత్న ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరి ప్రశంసలను అందుకుంటున్నాయి. నేదునూర్ యువతలో మంచి ఆదర్శంగా నిలుస్తున్న సందీప్, తన చిన్న వయసులోనే రాజకీయ సంక్షిప్తతను తీసుకుని, ప్రజాప్రతినిధిగా గెలవాలని లక్ష్యంతో ముందుకెళ్తున్నాడు. ఈ క్రమంలో గ్రామ ప్రజల నుంచి గట్టి ప్రాతినిధ్యం పొందేందుకు సందీప్ సాంకేతికంగా, సామాజికంగా కార్యాచరణలు ప్రారంభించగా, స్థానిక నాయకులు, గ్రామస్తులు అతనికి ప్రశంసలు తెలుపుతున్నారు.సందీప్ ఈ అవకాశం ద్వారా యువతలో రాజకీయాల్లో సాన్నిహిత్యం పెంపొందించడానికి దోహదపడుతుందని గ్రామానికీ మంచి చేయలనే ఆశయంతో ముందుకు అడుగులు వేస్తున్నారు . స్థానిక ఎన్నికల్లో అతని ప్రాతినిధ్యం, భావితరాలకు మంచి మార్గదర్శకం అవుతుంది అనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు

పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు

బాధితులకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోనీ ఎన్కతల గ్రామంలో హరిజనవాడ స్కూల్ దగ్గరలో శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయిందనీ గ్రామస్తులు తెలిపారు.ఇంటిలో ఉండే వస్తువులు, బీరువలో ఉన్న దుస్తులు, మూడు తులాల బంగారం, ఫర్నిచర్ కాలి బూడిద అయ్యిందనీ బాధితులు ఆవేదనను వ్యక్తం చేశారు. బాధితులు, గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం జంగిలి సుశీల లక్ష్మయ్య దంపతులు ఆరోగ్యం బాగా లేనందున ఓ ధవాఖాన కు వెళ్లారు. ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యులేట్ తో బండల ఇల్లు కాలిపోయింది. తినే బండారాలు పూర్తిగా దగ్ధమయ్యాయనీ గ్రామస్తులు గమనించి నీటితో మంటలను ఆర్పేశారు. జంగిలి లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తుల కోరుతున్నారు.

# సర్పంచ్ అభ్యర్థి పై హైకోర్టులో పిటిషన్...?

అధికారులకు నోటీసులు జారీ అయినట్లు సమాచారం..

స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతోనే హైకోర్టును ఆశ్రయించిన మధుకర్..



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాష బోయిన పోషాలు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. అయితే పోషాలు కు పదికి పైగా కేసులు ఉన్నప్పటికి తనపై ఎలాంటి కేసులు లేవని నామినేషన్ పత్రం లోని సెల్ఫ్ డిక్లరేషన్ లో నింపాడు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ ముందుగా స్థానిక ఆర్వోతోపాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా పోషాలుపై ఉన్న కేసుల వివరాలతో ఉన్న ఎఫైర్ కాపీలను సైతం అధికారులకు అందజేశాడు. అయినప్పటికీ ఆర్వోతోపాటు స్థానిక ఎన్నికల అధికారులు నిర్లక్ష్యంగా వివరించడంతో మధుకర్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ తో పాటు ములుగు జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ అధికారి కి,ములుగు ఆర్డిఓ కు, వెంకటాపూర్ ఎంపీడీవో కు, ఆర్వోకు హైకోర్టు నుంచి నోటీసులు జారీ అయినట్లు సమాచారం. స్థానికంగా ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడం మూలంగానే తాను హైకోర్టును ఆశ్రయించినట్లు సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన మధుకర్ తెలిపారు.

# "అన్నం పరబ్రహ్మ స్వరూపం వితరణ దాతలకు జన్మజన్మల పుణ్యం "









జై జై కన్యకా -జై జై వాసవి

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం త్రీ టౌన్ ఖమ్మం

**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం నగరంలో 3 టౌన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్నార్తులకు అన్నదానం కార్యక్రమం జరుగుతుంది. ప్రతి శుక్రవారం వితరణ దాతలు అన్నదానం చేయుటకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శుక్రవారం రోజు కీర్తిశేషులు 1.చెరుకూరి వీరయ్య వారి జ్ఞాపకార్థం కుమారులు నరసింహారావు,,మోహన్రావు కృష్ణమూర్తి,భాస్కరరావు 2. సముద్రాల రాంబాబు ఇందిరా తనూజ3. పసుమర్తి శంకర్రావు సుధారాణి 4.కారుమూరి హనుమ కిషోర్,అంజని,సుప్రియ.అన్న అవతరణ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శ్రీనివాస్ జువెలర్స్ అధినేత శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన కార్యకర్త ఈశ్వరరావు, శంకర్రావు ఆలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## కందిగూడలో రూ. 95లక్షల వ్యయంతో ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణ పనులను ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిలి



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఈరోజు కాప్రా డివిజన్ కందిగూడలో ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - ఈరోజు కాప్రా డివిజన్ కందిగూడలో రూ. 95లక్షల నిధులతో ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణం పనులను భూమిపూజ చేసి ప్రారంభించామన్నారు. జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటించిన సమయంలో ఈ క్రీడామైదానాన్ని అభివృద్ధి చేయవలసిందిగా, ఇక్కడ యువతకు ఫుట్ బాల్ క్రీడపట్ల ఉన్న మక్కువ, సరైన మైదానం నిర్మిస్తే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయవచ్చని తెలపగా, తప్పకుండా ప్రతిభ-నైపుణ్యంగల యువతను తయారుచేయడానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపి రూ. 95లక్షల భారీ నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ కి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. కాప్రా డివిజన్లోని కందిగూడ, అమ్ముగూడ, నిర్మల్ నగర్, వళ్లువర్ నగర్ ప్రాంతాలలో ఫుట్ బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉందని, ఇక్కడినుండి జాతీయ, అంతర్జాతీయ ఫుట్ బాల్ ఆటలో పాల్గొన్న క్రీడాకారులున్నారన్నారు. రెండుమార్లు అంతర్జాతీయ ఒలంపిక్స్ గేమ్స్ లో ఆడిన మరియు ఏషియన్ గేమ్స్ లో స్వర్ణ పతకం సాధించిన ప్రముఖ ఫుట్బాల్ క్రీడాకారుడు టి.బాలరామన్ ఈ ప్రాంతం కావడం విశేషమన్నారు. యువత చదువుతో పాటు, క్రీడలపై ఆసక్తి పెంచుకొని, ఆటలలో రానిస్తూ ఉన్నతంగా స్థిరపడాలని, రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని తెలిపారు.ఒకప్పుడు ఖబ్జాలకు గురైతున్న ఈ క్రీడాప్రాంగణాన్ని ఖబ్జాదారులనుండి కాపాడి ఈరోజు యువతకు రూ. 95లక్షల నిధులతో ఫుట్బాల్ స్టేడియం నిర్మిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని అభినదించిన సీనియర్ నాయకులు-కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ . జయ ప్రకాష్. యువతకు స్వర్ణరాజ్ శివమణిస్ఫూర్తినందించారన్నారు.కందిగూడ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు-సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొట్టు బాబురావ్ మాట్లాడుతూ - ఫుట్ బాల్ ఆటకు ప్రసిద్ధి అయిన తమ ప్రాంతంలో కందిగూడ లో భారీ నిధులతో ఫుట్ బాల్ స్టేడియం నిర్మాణం చేపట్టడంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కృషి అభినందనీయమన్నారు. స్వర్ణరాజ్ శివమణి ఒక నాయకుడుగానే కాదు, చిన్నతనం నుండి చదువులో అలాగే ఫుట్ బాల్ క్రీడలో పట్టుదల, నైపుణ్యం, చురుకైన ప్రతిభ కనబరుస్తూ పలు టోర్నమెంట్లకు ప్రతినిధ్యం వహించారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్ , స్థానిక పెద్దలు-నాయకులు- శివకుమార్ పుష్పరాజ్ , సమంత్ కుమార్ , గోపాల్ , ఫ్రాంక్లిన్ , మరియుకాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ ,శ్రీధర్ రెడ్డి, ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి , డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, తన్నీరు శ్రీహరి, రాకేష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, ఆకుల సంతోష్, రిజ్వాన్ ఖాన్, సోంనాథ్,సత్తి రెడ్డి,మూర్తుజా, నాగరాజు యాదవ్, సంతోష్ చారి, ప్రదీప్, దయాకర్, శివ, అభి తదితరులు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులనే అఖండ మెజారిటీతో గెలిపించాలని రాయికల్ మండలం ప్రజలను కోరిన భాజపా జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు





**అక్షరవిజేత,రాయికల్:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జగిత్యాల బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామాల అభివృద్ధి కొరకు అనేక పథకాలు, నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేరుగా గ్రామపంచాయతీలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందూరు (నిజామాబాదు) పార్లమెంట్ ఎం.పీ. ధర్మపురి అరవింద్ కృషితో అనేక గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించారని, కేంద్ర ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలతో మహిళలకు పెద్దపీట వేస్తుందని, దానిలో భాగంగా గ్యాస్ ఉజ్వల యోజన పథకం (ఉచిత సిలిండర్) మే అన్నారు. మేకిన్ ఇండియా స్ఫూర్తితో యువకులను శాస్త్రవేత్తలుగా, శక్తివంతులుగా తయారుచేసి వారికి ఎన్నో ప్రోత్సాహాకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశ ప్రగతికి పల్లెలే (గ్రామాలు) కీలకమని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు అందించి ప్రజలకు సంక్షేమ సేవ చేస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల రోడ్లను విస్తరించి, దేశంలోని అన్ని రంగాలకు అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్రాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, రానున్న రోజులలో మోడీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కొరకు అధిక నిధులను కేటాయిస్తారని రాయికల్ మండల గ్రామాల ఓటర్లు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల్లో నూతన వెలుగుకు శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా రాయికల్ మండల గ్రామాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, మండల పట్టణ అధ్యక్షులు ఆకుల మహేష్, కురుమ మల్లారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు,ప్రధాన కార్యదర్శులు ఏనుగు రవీందర్ రెడ్డి, కునారపు భూమెష్, సంజీవ్,ఉపాధ్యక్షులు సంకోజి మహేష్, కడార్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య, కార్యదర్శులు నల్లాల శేఖర్, సంకటాల సత్తన్న, సబితరెడ్డి, నాయకులు మచ్చ నారాయణ, సామల్ల సతీష్, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్, అందే శంకర్, చీపెళ్ళి నరసయ్య, శ్రీ గద్దె సుమన్, రవీందర్ ,శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైనిక అమర వీరుల కుటుంబాల కోసం ప్రతి పౌరుడు చేతులు కలపాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సైనిక సంక్షేమం కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ

జిల్లా ప్రజలంతా ఉదారంగా సహకరించాలని పిలుపునిస్తూ.. ఫ్లాగ్ డే ఫండ్‌కు తనవంతు విరాళం అందించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** మన దేశం నేడు శాంతి, భద్రతలతో ముందుకు సాగుతున్నదంటే, అది సైనికుల త్యాగం వల్లే సాధ్యమవుతుందని, సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం సేకరించే సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్, దేశభక్తి చిహ్నమైన రిబ్బన్ ఫ్లాగ్ ను స్వీకరించి తన వంతు విరాళాన్ని అందజేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేస్తున్న సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే ఫ్లాగ్ డే ఫండ్ సేకరణ కు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని అన్నారు. సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించినప్పుడు, వారి కుటుంబాలు కష్టాల్లో పడకుండా చూడటం ప్రతి పౌరుడి కర్తవ్యమూ కావాలన్నారు. మనం ఇచ్చే చిన్న సహాయం ఒక సైనికుని కుటుంబానికి ఆశగా మారుతుందని, సామర్థ్యాన్ని బట్టి ఎంతైనా ఈ నిధికి అందించాలని కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం నిధి పూర్తిగా అమరవీరుల కుటుంబాలు, విధి నిర్వహణలో గాయపడ్డ జవాన్లు, వికలాంగులైన రిటైర్డ్ సైనికులు, వృద్ధ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకంగా వినియోగించబడతాయని తెలిపారు. విద్యా, వైద్య సహాయం, పింఛన్లు, పునరావాస చర్యలు మొదలైన కార్యక్రమాల్లో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయి అని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలు ఫ్లాగ్ డే ఫండ్ కార్యక్రమానికి విస్తృతంగా సహకరించాలని కోరారు. గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అమరవీరుల కుటుంబాల కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ అని, ఇది మనం అందించే వారి త్యాగానికి కృతజ్ఞత అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి యం. చంద్రశేఖర్, ఇసిహెచ్ఎస్ ఓఐసి వింగ్ కమాండర్ సురేంద్ర, ఎస్. అనూష, కళావాసు, వీరబాబు, సాయికుమార్ మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు సుభాని, కృష్ణమూర్తి, మాజీ సైనికులు గోపాల రావు, ఎస్ యం అరుణ్, హనుమంత రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరికి చెరువు కబ్జాపై కవిత తీవ్ర ఆందోళన



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెరికి చెరువును పరిశీలించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 60 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు.మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువైన పరికి చెరువును పరిశీలించాం. ఈ చెరువు 62 ఎకరాలు ఉంటే ఇప్పుడు మాత్రం 16 ఎకరాలకు కుదించుకుపోయింది.చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టారు. కానీ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారు. దీనిలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారు.ఇప్పటికీ కూడా ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు చూస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయి. ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారు? ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తీసేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలి. ఇక్కడి ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు. రేపు ఎక్కడ ఉంటారో తెలియదు? ఆయన అండదండలతోనే చెరువు కబ్జా జరిగింది. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న చాలా ఇళ్లు ఎఫ్టీఎల్ లోనే కడుతున్నారు.పేదవాళ్ల ఇళ్లే కాదు, పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని మెసేజ్ ఇవ్వాలి. పెరికి చెరువును హైడ్రా కమిషనర్ కాపాడాలని కోరుతున్నా. ఈ చుట్టు పక్కల అపార్ట్ మెంట్స్ ఉన్న ఉన్నాయి. వాటికి పార్క్ స్థలాన్ని రియల్ ఎస్టేట్ ఇవ్వాల్సి ఉంటుంది. మున్సిపల్ కు ఇవ్వాల్సిన గిఫ్ట్ డీడీని కూడా వాయిలేట్ చేస్తున్నారు.అయిన సరే మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదు.రియల్ ఎస్టేట్ మాఫియాతో ఎందుకు అంత అండర్ స్టాండింగ్ ఉందో చెప్పాలి? పెరికిచెరువు కాపాడటంలో నేను ముందుంటాను. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా పరికి చెరువును కాపాడాలని కోరుతున్నా

## బిఎస్ఆర్ ఆధ్వర్యంలో తిరుమలపురం

## గ్రామపంచాయతీ ఏకగ్రీవం ఎంపిక





**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కులక్చర్ల మండలంలోని తిరుమలపురం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాధవి రవికుమార్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ ఎన్నికల్లో బి ఎస్ ఆర్ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సొంత గ్రామమైన తిరుమలపురంలో గ్రామ పెద్దల స్థానికుల ప్రజలతో ప్రత్యేక చర్చలు జరిపి గ్రామ సర్పంచ్ మాధవి రవికుమార్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ ఏకగ్రీవ నిర్ణయానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో పేర్కొన్నారు

## చివరిరోజు ఉత్సహంగా నామినేషన్లు!!





**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల చివరి రోజు ఉత్సహ భరిత వాతావరణంలో ముగిసింది. బీఆర్ఎస్ మద్దతు దారుల అభ్యర్థులు డప్పు చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో నామినేషన్లకు రావడంతో మండల వ్యాప్తంగా మద్దతుదారుల జెండాలు, నినాదాలతో ఊరేగింపులతో ఉత్సాహాన్ని హెూరెత్తించాయి. నామినేషన్ల మూడవ రోజు అట్టహాసంగా సాగి రాజకీయ వేడి మరింత పెంచింది.ఉదయం నుంచే మద్దతుదారులు గులాబీ కండువాలతో భారీ సంఖ్యలో చేరుకున్నారు. నామినేషన్ల చివరి రోజు కావడంతో అభ్యర్థులు ఒకరికొకరు సమన్వయంగా తమ బలం ప్రదర్శించుకున్నారు. పోలీసులు భారీ ర్యాలీలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ పార్టీని బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందాం..!

కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి







**అక్షర విజేత, తాండూరు :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు తాండూర్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పంచాయతీ సర్పంచు అభ్యర్థుల తరుపున గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మద్దతు దారులను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు కాంగ్రెస్ మద్దతుదారుల అభ్యర్థులకు మంచి ఆదరణ లభిస్తుండడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, అభ్యర్థి గూర్చి వివరించి, అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబాటు ఉందని ప్రజలకు నమ్మకం కల్పించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి గ్రామ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని బిఎస్ఆర్ గారు ప్రజలను కోరారు

# నది ఎంత దూరం?



ఇది నా చిన్ననాటి సాహసం గురించిన ముచ్చట. అప్పుడు మా ఇంటికి కొంతదూరంలో ఉన్న చిన్ననదిని చూడాలని నాకు గొప్ప కుతూహలంగా ఉండేది. ఓరోజు ఆ నదిని ఎలాగైనా చూడాలని నిశ్చయించుకున్నాను. అయితే, మా ఇంటికి%ొ% నదికి మధ్య ఓ పెద్దకొండ అడ్డుగా ఉంటుంది. దట్టమైన అడవితో నిండిన ఆ కొండ వెనక నది ఒదిగిపోయింది. కంటికి కనిపించనప్పటికి కొండ అవతల నది ఉందని%ొ% అది ఎలా ఉంటుందో కూడా నాకు తెలుసు. మరి తెలుసంటే నా కండ్లతో నదిని ప్రత్యక్షంగా అయితే ఎప్పుడూ చూడలేదు. మా ఊరివాళ్ల నుంచి నది గురించి, నదీ నీళ్లలో ఉన్న చేపల గురించి, అందులోని బండల గురించి వినడం మాత్రం జరిగింది! కానీ, ఆ నది నీళ్లను నా చేతితో తాకడం, దాని గురించి ప్రత్యక్షంగా అనుభూతి చెందడం మాత్రం తీరని కోరికగా మిగిలిపోయింది. ఓరోజు నేను కొండకు ఎదురుగా ఉన్న ఓ గుట్టమీదున్న మా ఇంటి ముందు నిలబడి ఉన్నాను. నదిని గురించి కలగంటూ లోయ మొత్తం ఓసారి కలియజూశాను. నా కాళ్లకు అప్పుడు బూట్లు లేవు. లేవంటే నాకు బూట్లు కొనుక్కునే స్తోమత లేదని కాదు. ఆ సమయంలో మాత్రమే లేవని! పైగా, నాక్కూడా బూట్లు లేకుండానే తిరగడం ఇష్టం. ఎందుకంటే వెచ్చని రాళ్లు, చల్లటి గడ్డిని అనుభూతి చెందడం నాకు మహాయిష్టం కాబట్టి. ఇక బూట్లు లేకపోవడం అనేది, వాటిని నా వెంట తీసుకువెళ్లడం అనే సమస్య నుంచి గట్టెక్కించింది. అప్పుడు పదకొండు గంటల సమయం. మా అమ్మానాన్నలు బయటికి వెళ్లారు. సాయంత్రం వరకు వాళ్లు ఇంటికి రారనే సంగతి నాకు ముందే తెలుసు. దాంతో నేను నదిని ఎట్టి పరిస్థితుల్లోనూ చూడటానికి సిద్ధమయ్యాను. తినడానికి వెంట తీసుకెళ్లడానికి ఇంట్లో వెతకగా ఓ రొట్టె కనిపించింది. ఇక దారిలో ఏవైనా పండ్లు తప్పకుండా దొరుకుతాయి. మొత్తానికి చాలాకాలంగా ఎదురుచూస్తున్న సమయం ఆరోజు చిక్కిందన్నమాట. ఎందుకంటే మా అమ్మానాన్నలు ఇద్దరూ కలిసి వాళ్ల దోస్తుల ఇంటికి ఒకేసారి వెళ్లడం ఎప్పుడోగాని జరగని పని. నదిని చూసి చీకటి పడకముందే ఇంటికి రాగలిగితే, నేను ఎక్కడికి వెళ్లిందీ వారికి తెలిసే అవకాశమే లేదు. అనుకున్నదే తడవుగా, నేను రొట్టెను పేపర్‌లో చుట్టుకున్నాను. తలుపులు, కిటికీలు అన్నీ మూసేసి బయటపడ్డాను. నదికి వెళ్లే దారి వాలుగా లోయలోకి వెళ్తుంది. తర్వాత మళ్లీ ఎగువకు వెళ్లి ఎదురుగా ఉన్న కొండ చుట్టూ తిరుగుతుంది. దానిని ఊరివాళ్లు, కట్టెలు కొట్టేవాళ్లు, పాలవాళ్లు, గొర్రెలకాపర్లు, కంచర గాడిదల యజమానులు తరచుగా ఉపయోగిస్తూనే ఉంటారు. అయితే కొండకు ఆవల, నదికి దగ్గరగా ఊళ్లు మాత్రం లేవు. ఈ సంగతి కూడా నాకు గుర్తు. నడుస్తూ ఉండగా నాకు ఓ కట్టెలు కొట్టే అతను ఎదురుపడ్డాడు. ఆయనను నది ఎంత దూరం ఉందని అడిగాను. అతను పొట్టిగా, బలంగా, డబ్బా ముఖంతో గుత్తులుగా పొడుచుకు వచ్చిన కరకైన కండరాలతో ఉన్నాడు. 'ఏడు మైళ్లు' అన్నాడు. మళ్లీ తనే 'ఎందుకు?' అని అడిగాడు. నేనే మాత్రం తడుముకోకుండా 'నదిని చూడాలని బయల్దేరాను' అని చెప్పాను. 'ఒక్కడివేనా?'%ొ% 'ఆ%ొ% ఒక్కణ్నే'%ొ% 'నదిని చేరాలంటే మూడు గంటలకుపైగా పడుతుంది మరి. మళ్లీ వెనక్కి రావాలి. చీకటి పడొచ్చు. పైగా అదంత సులువైన బాట కూడా కాదు' అని హెచ్చరికగా వివరించాడు. 'కానీ.. నేను వేగంగా నడవగలను' అనైతే అన్నాను కానీ, అప్పటివరకు నేనెప్పుడూ కూడా మా ఇల్లు, బడి మధ్య ఉన్న రెండు మైళ్ల దూరానికి మించి నడవలేదు. కట్టెలు కొట్టే అతణ్ని దాటుకుని, గుట్ట దిగువకు నడవడం కొనసాగించాను. అది చుట్టూ తిరుగుతూ, మలుపులతో ఉన్న బాట. పైగా వేగంగా నడుస్తున్న క్రమంలో నేను ఒకట్రెండు సార్లు జారిపడ్డాను. పక్కనే ఉన్న పొదల్లోకి తూలిపడ్డాను. ఇంకా నున్నగా ఉన్న పైన్ చెట్ల ముళ్ల వాలులోకి పడిపోయాను కూడా. మా ఇల్లు ఉన్న గుట్ట అంతా కూడా దట్టమైన పచ్చటి ఫెర్న్ చెట్లతో నిండి ఉంది. ఆ చెట్లన్నీ రకరకాల తీగలలో చిక్కుకుపోయి ఉన్నాయి. అప్పుడప్పుడూ ఆకులు, ఫెర్న్‌ల చాటునుంచి బంగారు రంగులో ఉన్న అడవి డాలియా పూలు తలలెత్తి తొంగి చూస్తున్నాయి. ఆ వెంటనే నేను లోయలో ఉన్నాను. దారి కూడా తిన్నగా ఎదురుగా ఉన్న పెద్దకొండ ఎగువకు వెళ్లడం మొదలుపెట్టింది. ఇంతలో ఓ అమ్మాయి ఎదురుగా వస్తుండటం నేను గమనించాను. ఆమె చేతిలో గడ్డి కోయడానికి ఓ కొడవలి ఉంది. ఆమె ముక్కుకు, చెవులకు రింగులు ఉన్నాయి. చేతులను బరువైన గాజులు కప్పి ఉన్నాయి. ఆమె మణికట్టును సుతారంగా కదుపుతూ ఉంటే గాజులు సంగీతం పలికిస్తున్నాయి. ఆ దృశ్యం ఆమె చేతులే మనతో మాట్లాడుతున్నాయా అనిపించేలా ఉంది. 'నదిని చేరుకోవడానికి ఎంత దూరం నడవాలి?' నేను ఆ అమ్మాయిని అడిగాను. అయితే, ఆమె బహుశా నదిని ఎప్పుడూ చూడలేదేమో! లేదంటే వేరే నది గురించి ఆలోచించిందో ఏమో, ఏమాత్రం తడుముకోకుండా, 'ఇరవై మైళ్లు' అని చెప్పింది. నేను నవ్వుకున్నాను. ఆ మాటలు పట్టించుకోకుండా బాట వెంబడి ఉరకడం మొదలుపెట్టాను. ఇంతలో ఒక చిలుక ఎక్కణ్నుంచో అకస్మాత్తుగా కిచకిచ అరిచింది. నీలం ఆకుపచ్చ మెరుపుతో నా తలమీదుగా తక్కువ ఎత్తులో ఎగిరింది. అది కూడా బాటవెంట నాతోపాటే కొంతదూరం వచ్చింది. నేను కూడా గాలిలో గంతులతో కూడిన దాని ఎగరడాన్ని అనుకరించాను. అలా బాట ఎత్తుకు వెళ్లేవరకు దానిని అనుసరిస్తూ ఉరికాను. ఆ చిలుక చెట్ల మధ్య మాయమైపోయింది. ఇంతలో కొండవాలుగా నీళ్లు జాలు చప్పుడు వినిపించింది. దాహంగా ఉండటంతో నీళ్లు తాగడానికి అక్కడ ఆగాను. చల్లగా, శరీరాన్ని కోసేంత పదునుగా ఉన్నప్పటికీ ఆ నీళ్లు నాలో తాజాదనాన్ని నింపాయి. మళ్లీ నడక సాగించాను. ఎండగా ఉండటంతో కాసేపట్లోనే నాకు మళ్లీ దాహం వేసింది. మిట్టమధ్యాహ్నం దాటింది. సూర్యుడు కొండ ఆవలి వైపు దిగడానికి సిద్ధమవుతున్నాడు. ఇంకా దుమ్ముతో ఉన్న బాట కూడా వేడెక్కుతున్నది. బాటమీద ఉన్న చిన్నచిన్న రాళ్లు నా కాళ్లకు చురుకు పుట్టిస్తున్నాయి. మొత్తానికి నేను కనీసం సగం దూరమైనా నడిచి ఉంటానని నమ్మకంగా ఉంది. అప్పటికి నేను నడవబట్టి గంటకు పైగానే అయ్యింది. ఎవరైనా కనిపిస్తారేమోనని కొండ మీదికీ కిందికీ చూశాను. కనుచూపుమేరలో ఇంకెవ్వరూ నాకు కనిపించలేదు. ఇక నేను బయల్దేరిన మా ఇల్లు కూడా కొండకు ఆవలివైపు వెళ్లిపోయింది. చూడాల్సిన నది జాడ కూడా కనిపించడం లేదు. నాలో నిరుత్సాహం మొదలైంది. నాకు తోడుగా ఎవరైనా ఉండి ఉంటే, నా పరిస్థితి అలా ఉండకపోయేది. కానీ నేను ఒక్కణ్ని. నాకు నీరసం ఆవహించింది. ఇంతలో కొండపైకి చూశాను. నాకు మీదుగా ఒక అబ్బాయి మేకలను తోలుకుని కిందికి వస్తున్నాడు. 'నది ఎంత దూరం?' అని అతణ్ని అడిగాను. ఆ అబ్బాయి నవ్వుతూ 'ఓ ఎంతో దూరం లేదు. కనిపించే కొండ చుట్టేసి, కిందికి దిగితే సరి' అన్నాడు. ఆకలిగా ఉండటంతో, రొట్టెను కప్పిన పేపర్ విప్పేశాను. దానిని రెండుగా చేశాను. సగం ఆ అబ్బాయికి ఇచ్చాను. కొండవారగా కూర్చుని ఇద్దరం మౌనంగా రొట్టెను తిన్నాం. ఆ తర్వాత మేం కలిసి నడుస్తూ మాట్లాడటం మొదలుపెట్టాం. మాట్లాడుతూనే ఉన్నాం. మాటల్లోపడి సూర్యుడి వేడిని గానీ, ఎండకు నా పాదాలు కందిపోవడం గానీ, అప్పటివరకు నడిచిన దూరం గానీ, ఇంకా నడవాల్సిన దూరం గురించి గానీ స్పృహే లేకపోయింది.

# ప్రచారంలో దూసుకెళ్తున్న ఎస్, వెంకటేష్ మహారాజ్











మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్ ఆధ్వర్యంలో

ఇంటింటికి ప్రచారం

కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎస్, వెంకటేష్

మహారాజ్ కి నీరాజనాలు

మద్దతు తెలుపుతున్న కుల సంఘాలు యువకులు

మహిళలు

**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎస్, వెంకటేష్ మహారాజ్ దూసుకెళ్తున్నారు. బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సర్పంచ్ గా ఎస్, వెంకటేష్ మహారాజ్ ప్రచారం నవ్వుతో నా భవిష్యత్తు లా ఉంది. ప్రజల్లో ఆ అభ్యర్థి దూకుడు చూసిన ప్రజలు మహిళలు భారీగా మద్దతు తెలుపుతున్నారు.. ఎస్, వెంకటేష్ మహారాజ్ రేసు గుర్రంలా

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటేష్ మహారాజ్**

గెలుపు దూరంలో లేదు అని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలో ప్రతి రోజు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచిస్తూ ఎస్ వెంకటేష్ మహారాజ్ కు రాజకీయాలకు భిన్నంగా ప్రజా అనుకూల పరిణామాలు కనిపిస్తున్నాయి.

**యువత, మహిళలు, కార్మిక వర్గం, కుల సంఘాలు**

వెంకటేష్ మహారాజ్ కు భారీ స్థాయిలో మద్దతు తెలుపుతుంది. ఇప్పటికే వివిధ సంఘాలు వెంకటేష్ మహారాజ్ కు మద్దతు తెలుపడంతో ఆయన ప్రచారం మరింత వేగం అందుకుంది. గ్రామ అభివృద్ధి కావాలంటే ఎస్ వెంకటేష్ మహారాజ్ మాత్రమే సరైన నాయకుడు.అని మెజార్టీతో గెలిపించాలి." ప్రజలు, యువత ఉత్సాహం, గెలుపు వైపు వేగంగా పరుగులు తీస్తున్న ఎస్ వెంకటేష్ మహారాజ్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు

**బ్యాటు గుర్తుకు ఓటు వేయండి**

మరో వైపు గ్రామ మార్పు కోసం%ొ% రేసు గుర్రంలా దూసుకుపోతున్న వెంకటేష్ మహారాజ్ బ్యాటు గుర్తుకే

ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ శుక్రవారం బషీరాబాద్ గ్రామపంచాయతీలో మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ మరియు రోహిత్ మహారాజ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ స్థానిక సంస్థలో బషీరాబాద్ గ్రామ అభివృద్ధి కోసం ఎస్ వెంకటేష్ మారాజును గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరుగుతూ వేట గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న పవన్ తాగూర్ రాము నాయక్ సిద్ధార్థ బబ్లు మునీర్ ఫేక్ ఎండి మస్తాన్ విశ్వనాథ్ జగన్నాథరావు రవి ప్రసాద్ వార్డు సభ్యులు మరియు ప్రజలు

# మరాఠీల మనసులో ఏమున్నది?





మహారాష్ట్రలో గత వారం కింద కొన్నిరోజుల పాటు పర్యటించినపుడు ఒక విషయం గుర్తించి ఆశ్చర్యం కలిగింది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఓడినప్పటికీ అక్కడి ప్రజలు ఇప్పటికీ ఆ పార్టీని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ వేరే రాష్ట్రపు పార్టీ. అధికారంలో ఉండినపుడు మహారాష్ట్రలో ప్రచారం సాగించింది కొద్ది నెలలు మాత్రమే. అధికారం కోల్పోయి ఏడాది అవుతున్నది. తర్వాత కాలంలో అటు వైపు వెళ్లలేదు. ఈ మాటలన్నీ గమనించినప్పుడు మామూలుగానైతే అక్కడి ప్రజలు బీఆర్ఎస్‌ను మరిచిపోయి ఉండాలి. కానీ, పరిస్థితి ఆ విధంగా ఎంతమాత్రం లేదు. ఆశ్చర్యం కలగటం అందువల్లనే. వెళ్లింది మరాఠ్వాడా, విధర్భ ప్రాంతాలకు. అక్కడ నాందేడ్ వంటి ఒక ముఖ్య నగరంతో పాటు కొన్ని పట్టణాలకు, గ్రామాలకు పోయి కలిసి మాట్లాడిన వారిలో పలు వర్గాల వారున్నారు. అందువల్ల, బీఆర్ఎస్ పట్ల అభిమానం, దానితో పాటు నమ్మకం అన్నవి మహారాష్ట్ర సమాజంలో విస్తృతంగా నేటికీ నిలిచి ఉన్నాయనే అభిప్రాయానికి రాక తప్పలేదు. అందుకు కారణాలు ఏమిటన్నది వారి మాటలలోనే వినేందుకు ప్రయత్నించాను. అవి విన్న మీదట, వారందరు చెప్పిన వాటి సారాంశం ఒకేవిధంగా ఉండటం గమనించాను. అప్పుడు అర్థమైంది బీఆర్ఎస్ మహారాష్ట్రలో నేటికీ ఒక భావనగా ఎందుకు సజీవంగా ఉన్నదో. పైన పేర్కొన్న వేర్వేరు వర్గాల వారి మాటల సారాంశమేమిటో ముందుగా చూద్దాం. వారు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమిటో పదేండ్ల పాటు గమనించారు. దానిని తమ పరిస్థితులతో పోల్చి చూసుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో మాట్లాడుతున్నదేమిటో వార్తలు, సమాచారం అందుతూనే ఉన్నాయి. తర్వాత తమ వద్ద సభలలో చెప్పింది ప్రత్యక్షంగా విన్నారు. మరొకవైపు తమ రాష్ట్రాలకు చెందిన వేర్వేరు పార్టీ ల నాయకులు చెప్పింది వింటూ ఈ రెండింటినీ పోల్చుకున్నారు. కేసీఆర్‌లో వారికి దేశ పరిస్థితులు, దేశాభివృద్ధి, దీర్ఘకాలిక దృష్టి విషయాలలో ఒక దార్శనికుడు కనిపించగా, ఇతర పార్టీల వారిలో కేవలం అధికారం కోసం ప్రజలకు మాయమాటలు చెప్తూ మోసగించే వారే ఉన్నారు. వీటన్నింటికి తోడు కేసీఆర్ తన ఆలోచనలేమిటో చెప్తూ పోయారు తప్ప ఇతరులను విమర్శిస్తూ గడపలేదు. అంతిమంగా, 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే అద్భుతమైన నినాదాన్నిచ్చి అందరి మనస్సులను తాకారు. ప్రజల మాటల్లో రాజకీయపరమైనవి కూడా కొన్నున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమిని వారు నిజమైన ఓటమిగా చూడటం లేదు. రాజకీయాలలో జయాపజయాలు జరుగుతూనే ఉంటాయన్నది ఒక అభిప్రాయం. కాంగ్రెస్ ఇచ్చిన మితిమీరిన హామీలు పనిచేశాయన్నది మరొక అభిప్రాయం. దానినట్లుంచితే, బీఆర్ఎస్ తెలంగాణలో ఓడినా మహారాష్ట్రలో తన పని కొనసాగించి ఉండవలసిందన్న మాట అంతటా వినిపించింది. అట్లా చేసి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఉంటే చెప్పుకోదగినన్ని స్థానాలు గెలిచి ఉండేదన్నారు వారు. కేసీఆర్ తెలంగాణలో మళ్లీ గెలిచి మరొక నాలుగేండ్ల తర్వాతనైనా సరే తిరిగి వచ్చినట్లయితే అంతే ప్రజాదరణ లభించగలదని చెప్పారు. ఇవీ సారాంశాలు. వీటిని చుట్టుకొని ఉన్న వివరాలను, అందుకు సంబంధించి ప్రజల మాటలను, వాటిని ప్రతిఫలించే మహారాష్ట్ర స్థితిగతులను చెప్పుకోవాలంటే చాలా ఉన్నాయి. వీటన్నింటిని కలిపి చూసినప్పుడు గాని, బీఆర్ఎస్ అక్కడ ఎందుకింకా సజీవంగా ఉన్నదో, కేసీఆర్ పేరు మరవలేనిదిగా మారిందో, భవిష్యత్తులో ఆయన తిరిగి తమ మధ్య కు రావాలనే కోరిక బలంగా ఉందో మనకు అర్థం కాదు. తాత్తికంగా చెప్పుకోవాలంటే, ఈ తత్వానికి మూలాలు, ఆధారాలు అక్కడి పరిస్థితులలో ఉన్నా యి. అక్కడి చారిత్రకమైన వెనుకబాటుతనంలో, రైతులూ పేదల ఘర్షణలలో, గురువులూ సంఘ సం స్కర్తలకు లభించిన ఎనలేని ఆదరణలో ఉన్నాయి. వర్తమానానికి వస్తే అన్ని పార్టీల వైఫల్యంలో, సామాన్యులలో తరతరాలుగా గూడు కట్టుకొని ఉన్న బాధ లో, నిరసనలో ఉన్నాయి. ఎక్కడైనా, ఎపుడైనా ఆర్థి క, సామాజిక స్థితిగతులు ఆ విధంగా ఉండి ఒక తాత్తికత ఏర్పడినప్పుడు ప్రజలు సహజంగానే దానినుంచి వెలికి వచ్చేందుకు ప్రయత్నిస్తారు. అం దుకు మార్గం ఒక దశలో కొందరికి ఒక సంఘ సం స్కర్త రూపంలో కనిపించవచ్చు. మరొక దశలో ఒక తిరుగుబాటు రూపంలో కావచ్చు. రాజకీయంగా చూస్తే ప్రస్తుతం కేసీఆరా, రేపు మరొకరా అన్నది కాదు ప్రశ్న. ఎవరైనా కావచ్చు. ఆదిలాబాద్ జిల్లాను దాటి మరాఠ్వాడా ప్రాంతంలోకి అడుగుపెట్టడమే తడవు రెండు రాష్ట్రాలకు మధ్య గల తేడా ఏమిటో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఆ రోడ్లు, గ్రామాలు, పట్టణాలు, ప్రజలు, దుకాణ సముదాయాలు, రవాణా బస్సులూ, సమస్తం ఆ తేడాను ప్రతిఫలిస్తాయి. వీటన్నింటి మధ్య గమనించదగినదేమంటే భూములన్నీ సారవంతమైన నల్లరేగడివి. అయినప్పటికీ సరిహద్దుకు ఇటు అభివృద్ధి, అటు వెనుకబాటుతనం అనే ఒకే ఒక్క తేడాలోనే పైన చెప్పుకున్న తాత్తికతకు గాని, కేసీఆర్ పట్ల పొంగుకొచ్చిన ఆశలకు గాని బీజాలున్నాయి. వాటిని ఆయన ఏ కారణం చేతనైనా సరే అదేవిధంగా వదిలివేసినట్లయితే, అది అక్కడి ప్రజలకు ఒక చారిత్రక విషాదం వంటిదవుతుంది. ఈ మాట అతిశయోక్తిగా తోచవచ్చు. అవునో, కాదో అర్థం కావాలనే స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలను కలిసి మాట్లాడవలసి ఉంటుంది.

# మానసిక ఆరోగ్యమూ ప్రధానమే!











మానసిక ఆరోగ్యానికి మన జీవితంలో నాణ్యతకు సంబంధం ఉంటుంది. ఇది సవాళ్లను, ఒత్తిళ్లను తట్టుకునేలా మనల్ని సన్నద్ధం చేస్తుంది. మనసు సానుకూలంగా ఉంటే మనం సంతోషంగా ఉంటాం. పనిలో ఉత్పాదకత పెరుగుతుంది. భావోద్వేగాలు కూడా అదుపులో ఉంటాయి. మెరుగైన మానసిక ఆరోగ్యం కోసం అనుసరించాల్సిన పది మార్గాల గురించి తెలుసుకుందాం.

**పెంపుడు జంతువుల పాత్ర**

మానసిక ఆరోగ్యంలో పెంపుడు జంతువులు కూడా తమవంతు పాత్ర పోషిస్తాయి. పెంపుడు జంతువుల వల్ల సురక్షితంగా ఉన్నామన్న భావన కలుగుతుంది. ఒంటరిగా ఉన్నామనే భావన తగ్గిపోతుంది. వాటి చేష్టల కారణంగా సంతోషం కలుగుతుంది.

**పిల్లలు పెద్దలతో**

రోజూ కాసేపు పెద్దలతో మాట్లాడటం, పిల్లల్ని చదివించడం, ఆడించడం వల్ల కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం సానుకూలంగా ఉంటుంది.

**నిద్రతో హాయి**

రాత్రిళ్లు నాణ్యమైన నిద్ర కూడా మానసిక ఆరోగ్య సంక్షేమానికి కీలకంగా నిలుస్తుంది. ఎనిమిది గంటల నిద్రతో శరీరంలో ఒత్తిడి స్థాయులు తగ్గిపోతాయి. తగినంత నిద్ర లేకపోతే మాత్రం ఒత్తిడిని నియంత్రించుకోవడం కష్టమైపోతుంది.

**ఎరుకతో ఉండటం**

వర్తమానాన్ని అర్థం చేసుకుని ఎరుకతో ఉండటం వల్ల ఒత్తిళ్ల నుంచి త్వరగా కోలుకుంటాం. మైండ్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ప్రక్రియలను అనుసరించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు.

**మీతో మీరు**

ఉరుకులు పరుగుల జీవితంలో ఒక్కోసారి ఊపిరి తీసుకోవడమూ మర్చిపోతాం. కాసేపు కూడా సంతోషంగా గడపలేని పరిస్థితి ఉంటుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, రోజులో కాసేపు మీకంటూ కొంత సమయం కేటాయించుకోవాలి.

**రాతతో సాంత్వన**

ఒత్తిడిగా అనిపించినప్పుడు.. ఏకాంతంగా కూర్చుని మీ ఆలోచనలను ఓ నోట్‌ప్యాడ్‌లో రాసుకోవాలి. ఇలా చేస్తే మనసులో గందరగోళం చెదిరిపోతుంది. ఆలోచనలు దారిలోకి వస్తాయి. అంతేకాదు.. జర్నల్ రాయడం వల్ల ఒంటరితనం భావన దూరమైపోతుంది.

**పుస్తక పఠనం**

ఒత్తిడి నుంచి బయటపడటానికి మంచి మార్గం పుస్తక పఠనం. వార్తాపత్రికలు, క్లాసిక్స్, కామిక్స్, స్ఫూర్తిదాయకమైన పుస్తకాలు చదవడం మంచిది.

పది నిమిషాల నడక

ఒత్తిడి మీపై ఆధిపత్యం చలాయిస్తున్నప్పుడు ఓ పది నిమిషాల నడకతో దాన్నుంచి బయటపడొచ్చు. నడక మన శరీరంలో ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదల కావడానికి దోహదపడుతుంది. కుంగుబాటు, ఆందోళనను దూరం చేస్తుంది.

**హాబీలో లీనమవడం**

మీకంటూ ప్రత్యేకమైన సృజనాత్మక కార్యక్రమంలో మునిగిపోవాలి. దీంతో మీ మూడ్, సంతోషం మీద సానుకూల ప్రభావం పడుతుంది. హాబీ మీ ఆరోగ్యం, మూడ్ తదితర మానసిక విషయాలపై గొప్ప ప్రభావాన్ని చూపుతుందని నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొన్నది.

**మిత్రులతో మాటలు**

పరిస్థితులు బాగాలేనప్పుడు.. అవి చిన్న విషయాలే అయితే మీ ఆత్మీయులతో పంచుకోవడం ఉత్తమం. మీరు అభిమానించే వ్యక్తి సాన్నిహిత్యం మీకు సాంత్వన చేకూరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మంచి మిత్రుల అండ మన ఆందోళన, ఒంటరితనం భావనలను తగ్గిస్తుంది.

# తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బ్రాహులి.. ప్రాచీన ద్రవిడ భాష ఏది?



గతవారం నటుడు కమల్ హాసన్ తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందని ప్రకటించి ఒక పెద్ద వివాదానికి తెరదీశారు. ఏ భాష ప్రాచీనమైనది? అన్న ప్రశ్న 20వ శతాబ్దపు మధ్యనాటి నుంచి ఈ గడ్డపై రాజకీయంగా వేడి పుట్టిస్తూనే ఉన్నది. ఈ జాతీయత ఆగ్రహావేశాల అడుగున పురావృక్షశాస్త్రవేత్తలు, భాషా చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలు కనిపెట్టిన అబ్బురపరిచే విషయాలు ఎన్నో దాగున్నాయి. అంతరించిపోయిన గంగా మైదానపు 'లాంగ్వేజ్ ఎక్స్' నుంచి ఆగ్నేయాసియా భాషల మూలాలు, మూల ద్రవిడ భాషీయుల ప్రాదేశికత వరకు లోతుగా తరచి చూస్తే చరిత్ర పూర్వ భారతీయ భాషలు ఇప్పటిలాగే ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉన్నట్టు స్పష్టమైపోతుంది. అసలు ద్రవిడ భాషలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ రోజుల్లో ద్రవిడియన్ లేదా ద్రవిడ అనే మాటను భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి ఉపయోగిస్తున్నారు. ఇది జాతీయత, సంస్కృతి, రాజకీయాలతో ముడిపడి ఉంది. కానీ, నేను ఇక్కడ భాషాపరమైన అర్థంలో మాత్రమే దీన్ని ఉపయోగిస్తున్నాను. ద్రవిడియన్ భాషలపై భద్రిరాజు కృష్ణమూర్తి రాసిన 'ద్రవిడియన్ లాంగ్వేజెస్' (2003) ప్రకారం భారతదేశపు దక్షిణాగ్రం నుంచి మధ్య భారతం వరకు ఈ భాషలను మాట్లాడుతారు. ఒకే ఒక ఉలిపికట్టె ద్రవిడభాష.. బ్రాహుయీ ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ పశ్చిమ ప్రాంతంలో ఉంది. పురామానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు థామస్ ట్రావుట్మన్ 'ద్రవిడియన్ కిన్‌షిప్' (1981) పుస్తకంలో మహారాష్ట్రలోని అనేక స్థలనామాల్లో ద్రవిడియన్ పదాలు అంతర్లీనంగా ఉన్నాయని, అంతేకాకుండా ద్ర విడియన్ సాంస్కృతిక ఆచారాలు.. మేనరికపు పెండ్లిళ్ల వంటివి కూడా అక్కడ విస్తారంగా ఉ న్నాయని రాశారు. ఆ మాటకు వస్తే సింధ్, గుజరాత్ ప్రాంతాల్లో కూడా ఈ ప్రభావాలున్నాయని ఆయన చెప్పారు. ద్రవిడ భాషలు మాట్లాడేవారు భారత్‌లో అత్యంత విస్తారంగా ఉన్నారని దీన్ని బట్టి మనకు అర్థమవుతున్నది. ఈ సువిశాలమైన భౌగోళిక విస్తృతిని గమనిస్తే 'అసలైన' ద్రవిడ భాషీయులు ఎవరు? వారు ఎలా విస్తరించారు? ఎందుకు విస్తరించారు? అనే ప్రశ్న సహజంగానే ముందుకొస్తుంది. అన్ని ద్రవిడ భాషల తొలినాళ్ల సామ్యాలను పరిశీలిస్తే మనం నేటి భాషలన్నిటి ఆవిర్భావానికి మూలమైన ఒక ఆది-ద్రవిడియన్ భాషను ఊహించుకోవచ్చు. అప్పటివాళ్లు చూసిన మొక్కలు ఏవో, జంతువులు ఏవో, వారు బతికిన వాతావరణ పరిస్థితులు ఎలాంటివో, వారి రాజకీయాలేమిటో, వారి ఇండ్లు ఎలా ఉండేవో అంచనా వేసుకోవచ్చు. ఆ తర్వాత ఉపఖండ పర్యావరణం, పురావస్తు తవ్వకాల్లో వెలుగుచూసిన విషయాలను బేరీజు వేసుకొని పోలికలు చూసుకోవచ్చు. సుప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త ఫ్రాంక్లిన్ సి సౌత్‌వర్త్ తన 'ప్రొటో ద్రవిడియన్ అగ్రికల్చర్' (2005) అనే పరిశోధన పత్రంలో కనిపించకుండాపోయిన పాతకాలపు ప్రపంచాన్ని శ్రమకోర్చి పునర్నిర్మించారు. మూలద్రవిడ భాష మాట్లాడేవారు రాజును ఉద్దేశించిన పదాన్నే మట్టి గుడిసెకు, మొత్తంగా ఊరికీ వాడేవాళ్లు. అంటే చిన్నచిన్న గూడేలు ఉండటం, అందులో దగ్గరి బంధువులు నివసించడం అందుకు కారణం కావచ్చు. వారికి ఎన్నో వ్యవసాయ, వేట పనిముట్ల గురించి, అనేక అడవి జంతువుల గురించిన జ్ఞానం ఉండేది. క్రీ.పూ. 3వ సహస్రాబ్దిలో సింధునది లోయలో హరప్పా నాగరికత వెల్లివిరుస్తున్న రోజుల్లో మూల ద్రవిడులకు అనేక పంటల గురించి, ముఖ్యంగా జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాల వంటి అనేక పంటల గురించి బాగా తెలుసు. పశువుల కొట్టాలు, గొర్రెలు, మేకల పెంపకం గురించిన ప్రత్యేకమైన పదాలు వారు ఉపయోగించేవారు. ఇక చివరగా ప్రాచీన వృక్షశాస్త్రవేత్త డోరియన్ క్యూ ఫుల్లర్ తన 'నాన్ హ్యూమన్ జెనెటిక్స్: అగ్రికల్చరల్ ఆరిజిన్స్ అండ్ హిస్టారికల్ లింగ్విస్టిక్స్ ఇన్ సౌత్ ఏషియా' (2007)లో మూల ద్రవిడభాషలు పొడినేలల్లో, చిట్టడవుల మధ్య ఎక్కువకాలం నివసించిన సమాజాల నుంచి వచ్చాయని చెప్పారు. ఈ వర్గీకరణలన్నిటికీ చక్కగా సరిపోయే ప్రాంతం ఒకటి ఉంది. ఆధునిక ద్రవిడ భాషా కుటుంబాలు ఉత్తరాది, మధ్య భారతం, దక్షిణ మధ్య భారతం, దక్షిణాది.. ఒకదానితో ఒకటి కలగాపులగం అయిపోయిన ప్రాంతం అది. బహుశా ఇప్పటి భాషలన్నిటి ఆవిర్భావానికి అదే మూలస్థానమై ఉంటుందని దక్షిణాది నవీన శిలాయుగ దశకు చెందిన పురాతత్వ ప్రదేశాల్లో చిన్నచిన్న మట్టి ఇండ్లు, అటవీ, పెంపుడు జంతువులు, పంటల అవశేషాలపై విస్తారంగా జరిగిన పురాతత్వ పరిశోధనల ద్వారా తెలుస్తున్నది. సౌత్‌వర్త్ మూల ద్రవిడ భాషలో మొక్కలకు సంబంధించి సూచించిన పదజాలం దక్షిణాది నవీన శిలాయుగ పురావస్తు ప్రదేశాల్లో వినిపించే మాటలతో 73 శాతం సరిపోతున్నది. ప్రస్తుతం దక్షిణ భారత భాషా జాతీయవాద ఘర్షణలు, ఉద్రిక్తతలు జరుగుతున్న ప్రాంతానికి ఇది ఎంతో దూరంలో ఉండటం గమనార్హం. అవి దక్షిణ కర్ణాటక లేదా తమిళనాడు నుంచో రాలేదు. మూల ద్రవిడ భాషలు అభివృద్ధి చెందాయని చెప్పే ప్రాంతం ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఏపీ పరిధిలోకి వచ్చే కృష్ణా-గోదావరి లోయలో ఉండటం విశేషం. అంటే ఒక విషయం ఇక్కడ స్పష్టం చేయాలి. పైన చెప్పిన విషయాల అర్థం అన్ని ద్రవిడ భాషలు కృష్ణా-గోదావరి లోయలోంచి పుట్టుకు వచ్చాయని కాదు. నిజానికి ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు? ఎవరి మూలాలు ఎక్కడున్నాయి? అనేది చాలా క్లిష్టమైన ప్రశ్న. తూర్పు ఆఫ్రికా నుంచి ఆధునిక మానవుడు వచ్చాడనేది మాత్రమే నికరమైన సత్యం. నిజానికి మూలద్రవిడ భాషలోనూ ప్రస్తుతం ఆగ్నేయాసియా యాసలో ఎక్కువగా మాట్లాడే ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబానికి చెందిన, భారత్‌లో వాటి ప్రతినిధులైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని 'ముండా' భాషలకు చెందిన కొన్ని పదాలుండేవి. తొలి దశ ద్రవిడులు సైతం కృష్ణా-గోదావరి లోయకు వేరే ఎక్కడి నుంచో, దారిలో ఇతర భాషల పదాలు గ్రహిస్తూ, వలస వచ్చారని ఇది సూచిస్తున్నది. కొన్ని జన్యుపరమైన, భాషా పరమైన సిద్ధాంతాలు ద్రవిడియన్ భాషలు ఇరాన్ పీఠభూమి నుంచి, హరప్పా నాగరికత నుంచి వచ్చాయని సూచిస్తాయి. కానీ, అది ప్రస్తుతం చర్చనీయాంశం కాదు. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. మూల ద్రవిడభాష దక్షిణాది నవీన శిలా యుగపు తవ్వకాలకు అచ్చుగుద్దినట్టు సరిపోయేదేమీ కాదు. దక్షిణాది నవీన శిలాయుగపు మనుషులు కుండల్లో ఖననం చేసే ఆచారాన్ని పాటించేవారు. అయితే మూల ద్రవిడంలో ఆ ఖననానికి సంబంధించిన పదజాలం లేదు. అదేవిధంగా హరప్పా నాగరికతకు సంబంధించిన అంశాలతోనూ అవి సరిపోవు. హరప్పా నగరాలను చూస్తే వారికి ఇంజినీరింగ్, జామెట్రీకి సంబంధించి బోలెడు పదజాలం ఉండవచ్చని అనిపిస్తుంది. కానీ, మూల ద్రవిడంలో అలాంటి పదాలేవీ లేవు. మూల ద్రవిడంలో 'ఖడ్గమృగం' అనేదానికి సమాన పదం లేదు. హరప్పా ముద్రలపై ఈ ప్రాణి తరచుగా కనిపించడం తెలిసిందే. అంటే ద్రవిడియన్ మాట్లాడేవాళ్లు హరప్పా నగరాల్లో లేరని దీన్నిబట్టి చెప్పడానికి వీల్లేదు. అంతటి విస్తృతమైన నాగరికతలో బహుళ భాషలు ఉండే అవకాశం ఉంది. అంటే ఇప్పుడు అంతరించిపోయిన ద్రవిడ కుటుంబానికి చెందిన ఓ భాష అక్కడ ఉపయోగించి ఉంటారు. తర్వాత కాలంలో మూల ద్రవిడం నుంచి విడిగా అది పరిణామం చెంది ఉంటుంది. మూల ద్రవిడ భాషలో పంటలకు సంబంధించి, ముఖ్యంగా గోధుమ గురించిన పదాలున్నాయి. వీటి మూలాలు హరప్పాలో ఉండవచ్చు. అంటే వ్యవసాయపరమైన ఇచ్చిపుచ్చుకోవడాలను ఇది సూచిస్తున్నది. నిజమైన ద్రవిడ మాతృభూమి ఏది? అనేది ఇప్పటికీ అస్పష్టమే. క్రీస్తుపూర్వం మూడవ సహస్రాబ్దిలో మూల ద్రవిడం మాట్లాడేవారు దక్షిణ భారత ద్వీపకల్పంలో వ్యవసాయం చేసేవారు. క్రీస్తుపూర్వం 11వ శతాబ్ది ప్రాంతంలో వారి జనాభా ఒక్కసారిగా పెరగడంతో భారత ఉపఖండమంతటా తెరలు తెరలుగా వారు వ్యాపించారు. స్థూలంగా చెప్పాలంటే, చిరుధాన్యాలు, పప్పులు, దుంపల పొడినేలల సేద్యం అనేది మూల ద్రవిడ వ్యవసాయ విధానాలుగా ఉండేవి. క్రీస్తుపూర్వం మొదటి సహస్రాబ్దిలో పత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలతో పాటు ఆరుతడి వరి సేద్యం కూడా వచ్చిచేరింది. ఏతావాతా వరి అనేది కీలక స్థానంలోకి వచ్చి చేరింది. శతాబ్దాల క్రమంలో ద్రవిడ భాషీయులు జంతువులు, పంటలకు సంబంధించిన మాటలను ఉత్తర భారతదేశం మాత్రమే కాకుండా ఆగ్నేయాసియా భాషల నుంచి కూడా ఇచ్చిపుచ్చుకున్నారు. అందులో ఒక శాఖ దక్షిణాభిముఖంగా వెళ్లి దక్షిణాది ద్రవిడ భాషల అభివృద్ధికి దోహదం చేసి ఉంటుంది. కొన్ని బృందాలు నీలగిరి కొండల్లోకి పాకాయి. దీంతో ఇరుళ, తోడా వంటి భాషలు ఆవిర్భవించాయి. కోస్తా మైదాన ప్రాంతాల్లో కన్నడ, తమిళ, మలయాళ భాషలు ఆవిర్భవించాయి. ఇప్పుడు తమిళంగా పరివర్తన చెందిన భాష సుమారు క్రీస్తుపూర్వం 600 నాటికి ప్రత్యేక శాఖగా అభివృద్ధి చెంది ఉంటుందని కృష్ణమూర్తి 'ద్రవిడ భాషలు' గ్రంథంలో రాశారు. మూడు శతాబ్దాల తర్వాత అది పాత తమిళంగా అభివృద్ధి చెందింది. మొట్టమొదటిసారిగా వర్ణమాల కలిగిన, రాయదగ్గ భాషగా పరివర్తనం చెందింది. పాత తమిళం అనేక యాసలతో కూడి ఉండేది. కాలక్రమంలో అది మధ్య తమిళం, ఆధునిక తమిళంగా రూపుదిద్దుకుంది. క్రీస్తుపూర్వం 800-1200 మధ్యకాలంలో కొన్ని తమిళ యాసలు కలిసి మలయాళ శాఖగా మారిపోయాయి. కన్నడ భాష మూలం తమిళంలో లేదని మనం నమ్మకంగా చెప్పవచ్చు. కన్నడ అనేది ఇక్కడ నీలగిరుల నుంచి పాత తమిళం దాకా సంబంధం ఉన్న దక్షిణ ద్రవిడ భాష. అయితే దాని మూలరూపాలు మనకు ఇప్పుడు కనిపించకుండాపోయాయి. దురదృష్టవశాత్తు అతి ప్రాచీన కన్నడ లిపి అనేది 450 క్రీస్తు శకం నాటిది మాత్రమే లభిస్తున్నది. దీంతో అంతకు మునుపటి శతాబ్దాల్లో ఈ భాష ఎలా పరిణామం చెందిందనేది మనకు తెలియరావడం లేదు. తర్వాత కాలంలోనూ కన్నడలో అనేక ప్రాంతీయ యాసలు పుట్టుకువచ్చి అవి పాత కన్నడం, మధ్య కన్నడం, నవీన కన్నడంగా పరిణామం చెందాయి. ఉత్తర కర్ణాటకలో కన్నడ యాసల్లో మరాఠీ వంటి ఎన్నో ఆర్యన్ భాషల నుంచి వచ్చిచేరిన పదాలూ కనిపిస్తాయి. అందులోనూ ద్రవిడ అంతర్లీన లక్షణాలు కలిగిన పదాలే అధికం. ఈ భాషాపరమైన అరువులు, పరిణామాలు, వలసలు, మార్పిడులు అనే సంక్లిష్ట మిశ్రమాలే భారతీయుల కథగా, ఆ మాటకు వస్తే యావత్తు మానవాళి గాథగా అంతకంతకూ మనకు స్పష్టమవుతున్నది. రుగ్వేద సంస్కృతం మరో ఉదాహరణ. క్రీస్తుపూర్వం 1500 నాటికే తొలినాళ్ల ఇండో-ఆర్యన్ భాషలు పంజాబ్ ప్రాంతంలోని అంతరించిపోయిన ఆస్ట్రో-ఏషియాటిక్ భాషల నుంచి గణనీయ స్థాయిలో పదాలను సంతరించుకున్నాయని భాషా శాస్త్రవేత్త, వేదపండితుడైన ప్రొఫెసర్ మైకేల్ విట్జెల్ 'సబ్‌స్ట్రేట్ లాంగ్వేజెస్ ఇన్ ఓల్డ్ ఇండో-ఆర్యన్' అనే పుస్తకంలో (1999)లో రాశారు. అందులో ఊహాత్మకమైన సింధ్ ప్రాంతపు హరప్పా భాష 'మెలూహాన్', గంగా మైదానాల్లోని నవీన శిలాయుగపు రైతులు మాట్లాడిన 'లాంగ్వేజ్ ఎక్స్' అనే మరో భాష ఉన్నాయి. కొన్ని శతాబ్దాల తర్వాత క్రీస్తుపూర్వం 800 నాటికి వేదాల్లో ద్రవిడ పదాలు కనిపించడం మొదలైంది. ప్రస్తుతం అంతరించిపోయిన ఉత్తర ద్రవిడ భాషలు బహుశా అందుకు కారణం కావచ్చు. పైన వివరించినట్టుగా తమిళ సాహిత్యం, లిఖిత భాష క్రీస్తుపూర్వం 300 నుంచి మనకు కనిపిస్తున్నది. తొట్టతొలి తమిళ సాహిత్యం కవుల సమ్మేళనాల్లో రూపొందించిన 'సంగం' కవిత్వం రూపంలో లభిస్తున్నది. 'సంగం' అనే మాటే ఇండో-ఆర్యన్ భాషల నుంచి తీసుకున్నట్టు భాషా శాస్త్రవేత్తల ఏకాభిప్రాయంగా ఉంది. పాత తమిళ కవులకూ వైదిక మతాచారాలు తెలుసుననేదీ స్పష్టమే. ఈలోగా అదే సమయంలో ఉత్తరాదిలో ప్రాకృత సాహిత్యం వికాసం పొందింది. మతంలో, యజ్ఞయాగాదుల్లో సంస్కృతంపై అది పైచెయ్యి సాధించింది. బహుశా ప్రస్తుతం అంతరించిపోయిన ప్రాంతీయ ద్రవిడ భాషలు మాట్లాడేవారు ఉత్తరాది ప్రధాన స్రవంతిలో కలిసిపోవడం వల్ల ప్రాకృతం అభివృద్ధి చెందిందని భద్రిరాజు కృష్ణమూర్తి (ద్రవిడ భాషలు) అభిప్రాయం. ఇక క్రీస్తు శకం 600 నుంచి మొదలయ్యే మధ్యయుగాల్లో కన్నడ, తమిళం సహా దక్షిణాది ప్రధాన ద్రవిడ భాషలు అప్పటికే పునరుజ్జీవనం పొందిన ప్రాచీన భాష సంస్కృతం నుంచి రాజకీయ, వ్యాకరణ, మతపరమైన పదాలను అరువు తీసుకున్నాయి.

# ఓటు చైతన్య ప్రజ్వలనం




పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు.'ఏడుకోలల బాయి' అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్‌గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే%౸ "ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వ/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవారి! తిక్కలోడ!" ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సంస్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. 'కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు' అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, 'ఈ శతకం కవితా మ్యానిఫెస్టో' అన్న ఆచార్య ఎస్.రఘు మాటలు అక్షర సత్యాలు.

# మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం తొక్కిసలాట... [sic: printed] 



తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి.చిగ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

# సూది లేకుండానే రక్త పరీక్షలు.. ఏఐతో టెస్టులు.. వెంటనే రిపోర్టులు.. ఎక్కడో కాదు మన దగ్గరే..



భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. వైద్య శాస్త్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. కంప్యూటర్‌ల నుండి మొబైల్ ఫోన్‌ల నుండి %జు, వీ=×% మెషీన్‌ల వరకు సాంకేతికత అభివృద్ధి, ఆధునిక అల్ట్రాసౌండ్, ల్యాబ్ పరీక్షలు చేయడంలో అద్భుతమైన కొత్త మార్గాలు శాస్త్రీయ ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి. ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్స్ట్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నాని సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు, గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఇది పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశంలో ఈ పరివర్తనాత్మక కార్యక్రమంను అందుబాటులోకి వచ్చింది. అమృత్ స్వస్త్ భారత్‌తో ఆరోగ్య పర్యవేక్షణ ఇక సెల్ఫీ తీసుకున్నంత సులభం. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుంది. దీనితో రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు 20 -60 సెకన్ల లోనే పూర్తవుతాయి. త్వరలోనే ఈ సేవలను దేశంలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్వాహకులు తెలిపారు.

# తరచుగా బాత్రూంలోకి పరిగెడుతున్నారా..? వామ్మో.. ఆ డేంజర్ వ్యాధుల లక్షణం కావొచ్చు..



నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం.. నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం. మీరు తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వచ్చినా.. అలాగే మీకు చాలా దాహం అనిపించినా.. ఇది యూరిన్ ఇన్ఫెక్షన్ కు సంబంధించిన సమస్య కావచ్చు. దీనికి అనేక కారణాలు, వ్యాధులు ఉండవచ్చు. రోజంతా తరచుగా మూత్ర విసర్జనకు ఏ వ్యాధులు కారణమవుతాయి.. వాటి ప్రధాన లక్షణాలు ఏమిటి..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఈ కథనంలో తెలుసుకోండి.. తరచుగా మూత్ర విసర్జన పలు వ్యాధులను సూచిస్తుంది.. అవేంటో తెలుసుకోండి.. డయాబెటిస్.. మాక్స్ హాస్పిటల్ డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ.. మీరు రోజంతా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తే.. మీకు చాలా దాహం వేస్తే, అది డయాబెటిస్ సంకేతం కావచ్చు. డయాబెటిస్‌లో, శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేకపోతుంది.. దీని కారణంగా మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్ర మార్గ సంక్రమణ మహిళల్లో ఇది చాలా సాధారణం అని డాక్టర్ రోహిత్ వివరించారు. తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట లేదా నొప్పి, దుర్వాసనతో కూడిన మూత్రం, ఇవన్నీ %ఖు×% లక్షణాలు కావచ్చు. దీనికి చికిత్స చేయకపోతే, అది మూత్రపిండాలకు చేరుకుంటుంది. ప్రోస్టేట్ సమస్యలు పురుషులలో, ప్రోస్టేట్ గ్రంథి విస్తరించడం వల్ల మూత్ర నాళంపై ఒత్తిడి పెరుగుతుంది, దీని వలన తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది, ముఖ్యంగా రాత్రి సమయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అతి చురుకైన మూత్రాశయం ఈ స్థితిలో, మూత్రాన్ని బిగ పట్టుకోవడం కష్టం అవుతుంది. మూత్ర విసర్జన చేయాలనే కోరిక కొద్దిగా వచ్చినా, వెంటనే టాయిలెట్‌కి వెళ్లాలి. ఇది నాడీ సంబంధిత కారణాల వల్ల కూడా కావచ్చు. మందులు తీసుకోవడం లేదా చాలా నీరు త్రాగడం.. మూత్రవిసర్జన (మూత్ర విసర్జనను పెంచే మందులు) వంటి కొన్ని మందులు కూడా తరచుగా మూత్రవిసర్జనకు కారణమవుతాయి. వేసవి కాలంలో ఎక్కువ నీరు త్రాగడం వల్ల కూడా ఈ ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. అయితే.. తరచుగా మూత్ర విసర్జన లక్షణాలను గమనిస్తే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి వారు సూచించిన విధంగా చికిత్స పొందండి..

# ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు!



సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్ల రావడంతో ఇబ్బందలుఉ పడుతుంటారు. మరి నీళ్లు రాకుండా, కంట్లో మంట రాకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసా? ఈ అద్భుతమైన ట్రిక్స్ ఉపయోగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

### కన్నీళ్లు ఎందుకు వస్తాయి?

సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది కంటి పొరను ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల కళ్ళ నుండి కన్నీళ్లు రావడం ప్రారంభమవుతుంది. కొన్ని హోమ్ రెమిడీస్ పాటిస్తే కంటి నీళ్లను నివారించవచ్చంటున్నారు నిపుణులు.

### గాగుల్స్ వాడకం:

ఉల్లిపాయలు కోసేటప్పుడు మీరు గాగుల్స్ ఉపయోగించవచ్చు. కళ్లకు గాలి తగలకుండా ఉండే ప్రత్యేక రకం గాగుల్స్ ఇది. ఈ విధంగా వాయువు మీ కళ్ళకు చేరదు. దీని వల్ల ఉల్లిపాయలు కోసేటప్పుడు కన్నీళ్ల రావు.ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు! సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది..

# బంగారంపై పెట్టుబడి పెడుతున్నారా? అయితే మీరు నష్టపోయే ప్రమాదం ఉంది! ఈ వీడియో చూడండి!



బంగారం పెట్టుబడిపై అధిక లాభాలు ఆశించేవారికి ఈ కథనం ముఖ్యమైనది. రూపాయి విలువ పడిపోవడం వల్ల భారత్‌లో బంగారం ధరలు పెరుగుతున్నట్లు కనిపించినా, అంతర్జాతీయంగా ధరలు అంతగా పెరగడం లేదు. రూపాయి తిరిగి బలపడితే, బంగారంపై మీ పెట్టుబడి విలువ తగ్గే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది ఇప్పుడు పెరుగుతున్న బంగారం ధరలు చూసి, దానిపై పెట్టుబడి పెడితే, భవిష్యత్తులో మరింత ధర పెరిగి భారీ లాభాలు పొందవచ్చు అని ఆశిస్తున్నారు. అయితే నిజానికి మనకు ఇండియాలో బంగారం ధర పెరుగుతుందని అని అనిపిస్తున్నా.. గ్లోబల్ మార్కెట్‌లో గోల్డ్ రేట్ అంతగా పెరగడం లేదు. పైగా డాలర్‌తో పోల్చుకుంటే మన ఇండియన్ రూపీ రోజు రోజు దిజారిపోతుంది. రుపాయి విలువ అనేది పడిపోతుంది. ప్రస్తుతం ఒక డాలర్ రూ.90లకు సమానంగా ఉంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 4200 డాలర్ల వరకు ఉంది. మన కరెన్సీలో దాదాపు రూ.3,78,000 అవుతుంది. అయితే కొన్ని రోజుల తర్వాత రూపాయి విలువ కోలుకొని.. ఒక డాలర్‌కు రూ.86లకు సమానం అయితే.. అప్పుడు మీ బంగారం విలువ కూడా తగ్గిపోతుంది. ఈ విషయాన్ని రాహుల్ అనే పర్సనల్ ఫైనాన్స్ అడ్వైజర్ వెల్లడించారు. పర్సనల్ ఫైనాన్స్‌కు సంబంధించిన అంశాలపై సోషల్ మీడియాలో వీడియోలు చేస్తుంటారు. మరి ఆయన బంగారం పెట్టబడి గురించి ఏమన్నారో పూర్తిగా తెలుసుకోవాలంటే కింద ఉన్న వీడియో చూసేయండి.

# లోన్ గడువు కంటే ముందే తీర్చేసినా కూడా సిబిల్ స్కోర్ తగ్గుతుందా? అసలు వాస్తవం ఏంటంటే..?



వ్యక్తిగత రుణాన్ని సకాలంలో లేదా ముందస్తుగా చెల్లించడం సిబిల్ స్కోర్‌పై భిన్నంగా ప్రభావితం చేస్తుంది.లు సకాలంలో కడితే క్రెడిట్ చరిత్ర మెరుగుపడి స్కోర్ పెరుగుతుంది. దీర్ఘకాలిక రుణం పూర్తి చేసి ముందే చెల్లిస్తే మంచిదే. అయితే, చాలా త్వరగా ముందే కట్టేస్తే క్రెడిట్ చరిత్ర తగ్గి, సిబిల్ స్కోర్ స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. చాలా మంది వివిధ రకాల లోన్లు తీసుకుంటూ ఉంటారు. అయితే బ్యాంకులు కానీ, ఇతర ఫైనాన్స్ సంస్థలు కానీ ఎవరికి పడితే వారికి లోన్లు ఇవ్వవు. క్రెడిట్ స్కోర్ మెరుగ్గా ఉన్నవారికి మాత్రమే లోన్లు ఫాస్ట్‌గా అప్రూవల్ అవుతాయి. క్రెడిల్ స్కోర్ అంత ఇంపార్టెంట్. అయితే లోన్ తీసుకొని సరిగ్గా కట్టకుంటే సిబిల్ స్కోర్ తగ్గిపోతుంది. ఈ విషయం చాలా మందికి తెలిసే ఉంటుంది. అదే కరెక్ట్ టైమ్ లోన్ తీర్చేస్తే సిబిల్ స్కోర్ అనేది ఇంప్రూవ్ అవుతుంది. అలా కాకుండా కట్టాల్సిన టైమ్ కంటే ముందే లోన్ డబ్బులు కట్టేసి క్లియర్ చేసుకున్నా.. సిబిల్ తగ్గుతుందనే భయం కొంతమందిలో ఉంది. అయితే నిజంగా అలా జరుగుతుందా లేదా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. వ్యక్తిగత రుణాన్ని సకాలంలో చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌పై సానుకూల లేదా ప్రతికూల ప్రభావం ఉంటుందా అనేది పరిస్థితులను బట్టి మారవచ్చు. మీరు రుణం తీసుకొని మీ అన్ని %జువీ×%లను సకాలంలో చెల్లించినప్పుడు, అది మీ క్రెడిట్ స్కోర్‌పై పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. ఇది క్రెడిట్ హిస్టరీ, బలమైన క్రెడిట్ నివేదికను సృష్టిస్తుంది, ఇది మంచి క్రెడిట్ స్కోర్‌కు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు చాలా కాలం తర్వాత మీ రుణాన్ని ముందుగానే చెల్లించి మీ రుణాన్ని మూసివేస్తే, అది మీ క్రెడిట్ స్కోర్‌పై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపదు. దీర్ఘకాలంలో మీ క్రెడిట్ స్కోర్ చాలా మెరుగ్గా ఉంటుంది. మీరు మీ రుణాన్ని చాలా త్వరగా చెల్లించినప్పుడు, రుణం ముందస్తుగా చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలా చేయడం వల్ల, మీ క్రెడిట్ చరిత్ర తగ్గిపోతుంది. మీ యాక్టివ్ క్రెడిట్ మిశ్రమం కూడా తగ్గుతుంది. క్రెడిట్ బ్యూరోలు దీనిని కొంచెం భిన్నంగా చూస్తాయి. అటువంటి పరిస్థితిలో చిన్న క్రెడిట్ చరిత్ర మీ క్రెడిట్ స్కోర్‌లో స్వల్ప తగ్గుదలకు దారితీస్తుంది.

# ప్రతీ అవసరానికి పర్సనల్ లోన్ తీసుకోవడం మంచిదేనా? ఆర్థిక నిపుణుల అభిప్రాయం ఇదే..!



అత్యవసర ఆర్థిక అవసరాలకు పర్సనల్ లోన్‌లు ఉపయుక్తంగా ఉంటాయి. వ్యాపారం పునఃప్రారంభించడానికి లేదా వైద్య ఖర్చులకు ఇవి త్వరగా ఆర్థిక చేయూతనిస్తాయి. అయితే, వడ్డీ రేట్లు, నిబంధనలను సరిపోల్చి, స్పష్టమైన ప్రణాళికతో తెలివిగా ఉపయోగించాలి. చిన్న అవసరాలకు కాకుండా, తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలకు మాత్రమే పర్సనల్ లోన్ తీసుకోవడం మంచిది. ఏదైనా అవసరం వస్తే అప్పు తీసుకోవడం తప్పేం కాదు. కానీ, ప్రతి చిన్న అవసరానికి కూడా అప్పు తీసుకోవడం సరైందేనా అనే డౌట్ చాలా మందికి ఉంటుంది. ప్రస్తుతం యువత అప్పుల ఊబిలో చిక్కుకుపోయి ఆత్మహత్యల వరకు వెళ్తుంటే ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతున్నాయి. అయితే ఆర్థిక అనిశ్చితి ఎవరి ఆర్థిక ప్రణాళికనైనా ఎప్పుడైనా దెబ్బతీస్తుంది. అటువంటి సమయాల్లో వ్యక్తిగత రుణాలు ప్రజలు తమ జీవితాలను, ఆర్థిక పరిస్థితులను తిరిగి నియంత్రించడంలో ఉపయోగపడతాయో లేదో తెలుసుకుందాం.. వ్యాపారాన్ని పునఃప్రారంభించడం, వైద్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడం లేదా ఊహించని ఖర్చుల కోసం పర్సనల్ లోన్ మంచి ఆప్షన్ అవుతుంది. ఓవరాల్‌గా చూసుకుంటే పర్సనల్ లోన్‌లు చాలా వరకు సహాయపడతాయి. వాటికి ఎటువంటి భద్రత అవసరం లేదు, త్వరగా అప్రూవల్ వచ్చేస్తుంది. వైద్య అత్యవసర పరిస్థితులు, ఆదాయ నష్టాలు లేదా ఊహించని ఖర్చులను త్వరగా నిర్వహించవచ్చు. వాటి తిరిగి చెల్లించే కాలాలు కూడా సరళమైనవి. 1 నుండి 5 సంవత్సరాల వరకు ఉంటాయి. %జువీ×%లను ఆదాయం ఆధారంగా సర్దుబాటు చేయవచ్చు. చాలా బ్యాంకులు 2025 చివరి వరకు సంవత్సరానికి 9.99 శాతం నుండి 10.80 శాతం వడ్డీ రేట్లకు ఈ రుణాలను అందిస్తున్నాయి, ఇవి మంచి క్రెడిట్ స్కోర్ ఆధారంగా ఇస్తారు.

**పర్సనల్ లోన్‌ను తెలివిగా వాడాలి..!**

మీ వ్యాపారాన్ని పునఃప్రారంభించడం, రుణం తిరిగి చెల్లించడం లేదా అత్యవసర అవసరాలను తీర్చడం వంటి స్పష్టమైన రుణ ఉద్దేశ్యాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యం. తరువాత మొత్తం ఖర్చు పెరగకుండా ఉండటానికి బ్యాంకులు, ల మధ్య వడ్డీ రేట్లు, నిబంధనలను పోల్చడం ముఖ్యం. ప్రాసెసింగ్ ఫీజులు, కాలపరిమితి, ఇతర ఛార్జీలను కూడా పరిగణించండి. సకాలంలో లు చెల్లించడం వల్ల మీ రుణాన్ని నిర్వహించడంలో సహాయపడటమే కాకుండా మీ క్రెడిట్ స్కోర్ కూడా మెరుగుపడుతుంది. వీటికి డిమాండ్ క్రమంగా పెరుగుతున్నప్పటికీ, అవి కొన్ని ప్రమాదాలతో కూడి ఉంటాయి. అధిక వడ్డీ రేట్లు, దీర్ఘ %జువీ×% కాలపరిమితి, ఫీజులు, చెల్లింపులు తప్పినందున ప్రతికూల క్రెడిట్ స్కోరు వంటి సమస్యలు పెరగవచ్చు. అందువల్ల ప్రణాళిక లేకుండా రుణం తీసుకోవడం సమస్యలకు దారితీస్తుంది. వ్యక్తిగత రుణాలు కేవలం రుణం కంటే ఎక్కువగా మారుతున్నాయి, కానీ చాలా మందికి రెండవ అవకాశంగా మారుతున్నాయి. ముఖ్యంగా చిన్న చిన్న అవసరాలకు కాకుండా అత్యవసరం అనుకుంటేనే పర్సనల్ లోన్లు తీసుకోండి.

# ఏజెంట్ మాటలు నమ్మి లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారా? అయితే ఈ విషయం తప్పక తెలుసుకోండి!



మీరు జీవిత లేదా ఆరోగ్య బీమా తీసుకోవాలనుకుంటే, ఉత్తమ కంపెనీని ఎంచుకోవడం ముఖ్యం. తక్కువ ప్రీమియంల కంటే, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి, కంపెనీ స్థిరత్వం, కస్టమర్ సంతృప్తిని పరిగణించండి. ఫిర్యాదులు తక్కువగా ఉన్న, కస్టమర్లను నిలుపుకునే కంపెనీలను ఎంచుకోవడం వల్ల అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడకుండా, సరైన రక్షణ పొందవచ్చు. మీరు లైఫ్ ఇన్సూరెన్స్ లేదా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని అనుకుంటూ ఉంటే.. ముందుగా ఉత్తమ కంపెనీని ఎంచుకోవాలి. దీని కోసం అనేక విషయాలపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. లేకపోతే మీకు అత్యవసరమైన సమయానికి కంపెనీ నుండి షాక్‌కి గురికాక తప్పదు. మంచి బీమా కంపెనీని ఎంచుకోవడానికి కొన్ని ప్రత్యేక చిట్కాలను తెలుసుకుందాం. నేటి ఒత్తిడితో కూడిన జీవితంలో జీవనశైలి వేగంగా మారిపోయింది. అటువంటి పరిస్థితిలో జీవిత బీమా ఒక అవసరమైన ఎంపికగా మారింది. చికిత్స ఖర్చు పెరుగుతున్నప్పుడు, ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పుడు బీమా చాలా సహాయపడుతుంది. మీరు బీమా పొందుతుంటే, మీరు ఉత్తమ కంపెనీని ఎంచుకోవాలి. దీని కోసం అనేక విషయాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. చాలా సార్లు, ప్రజలు తక్కువ ప్రీమియంలు ఉన్న కంపెనీని ఇష్టపడతారు. కానీ సరైన బీమా కంపెనీని ఎంచుకోవడానికి ఇది సరైన వ్యూహం కాదు. బీమాను కొనుగోలు చేసే ముందు కంపెనీ ఏ ప్రమాణాలను పరీక్షించాలో తెలుసుకుందాం. మీరు జీవిత బీమాను కొనుగోలు చేయాలనుకుంటే కస్టమర్లు తక్కువ ఫిర్యాదులు ఉన్న కంపెనీని ఎంచుకోవాలి. అలాగే మంచి క్లెయిమ్ సెటిల్మెంట్ రికార్డ్, అధిక కస్టమర్ నిలుపుదల ఉన్న కంపెనీ నుండి మీరు జీవిత బీమాను కొనుగోలు చేయాలి. ఒక కంపెనీ కస్టమర్లు తమ బీమాను తరచుగా పునరుద్ధరించుకుంటే, ఆ కంపెనీ సేవ బాగుందని అర్థం చేసుకోవాలి.

**కంపెనీ నిలకడ**

ఏదైనా కంపెనీ నుండి బీమా కొనుగోలు చేసే ముందు ఆ కంపెనీ స్థిరత్వ నిష్పత్తిని తనిఖీ చేయడం చాలా అవసరం. స్థిరత్వ నిష్పత్తి అనేది ఎంత మంది పాలసీదారులు తమ ప్రీమియంలను సకాలంలో చెల్లిస్తారో, వారి పాలసీలను కొనసాగిస్తున్నారో చూపించే శాతం. పాలసీదారు స్థిరమైన ప్రీమియం చెల్లింపు, అతని పాలసీని కొనసాగించడం వలన కంపెనీ కస్టమర్లకు మంచి సేవను అందిస్తుందని, కస్టమర్లు కంపెనీతో సంతృప్తి చెందారని తెలుస్తుంది.

**క్లెయిమ్ సెటిల్మెంట్**

ఏదైనా కంపెనీ నుండి బీమా తీసుకునే ముందు ఆ కంపెనీ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని కూడా చూడటం అవసరం. క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి కంపెనీ అందుకున్న మొత్తం క్లెయిమ్‌లలో ఎన్ని క్లెయిమ్‌లను చెల్లిస్తుందో చూపిస్తుంది. ఎక్కువ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి కంపెనీ తన క్లెయిమ్‌లలో ఎక్కువ చెల్లిస్తుందని చూపిస్తుంది.






# ఏజెంట్ మాటలు నమ్మి లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారా? అయితే ఈ విషయం తప్పక తెలుసుకోండి!

మీరు జీవిత లేదా ఆరోగ్య బీమా తీసుకోవాలనుకుంటే, ఉత్తమ కంపెనీని ఎంచుకోవడం ముఖ్యం. తక్కువ ప్రీమియంల కంటే, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి, కంపెనీ స్థిరత్వం, కస్టమర్ సంతృప్తిని పరిగణించండి. ఫిర్యాదులు తక్కువగా ఉన్న, కస్టమర్లను నిలుపుకునే కంపెనీలను ఎంచుకోవడం వల్ల అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడకుండా, సరైన రక్షణ పొందవచ్చు. మీరు లైఫ్ ఇన్సూరెన్స్ లేదా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని అనుకుంటూ ఉంటే.. ముందుగా ఉత్తమ కంపెనీని ఎంచుకోవాలి. దీని కోసం అనేక విషయాలపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. లేకపోతే మీకు అత్యవసరమైన సమయానికి కంపెనీ నుండి షాక్‌కి గురికాక తప్పదు. మంచి బీమా కంపెనీని ఎంచుకోవడానికి కొన్ని ప్రత్యేక చిట్కాలను తెలుసుకుందాం. నేటి ఒత్తిడితో కూడిన జీవితంలో జీవనశైలి వేగంగా మారిపోయింది. అటువంటి పరిస్థితిలో జీవిత బీమా ఒక అవసరమైన ఎంపికగా మారింది. చికిత్స ఖర్చు పెరుగుతున్నప్పుడు, ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పుడు బీమా చాలా సహాయపడుతుంది. మీరు బీమా పొందుతుంటే, మీరు ఉత్తమ కంపెనీని ఎంచుకోవాలి. దీని కోసం అనేక విషయాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. చాలా సార్లు, ప్రజలు తక్కువ ప్రీమియంలు ఉన్న కంపెనీని ఇష్టపడతారు. కానీ సరైన బీమా కంపెనీని ఎంచుకోవడానికి ఇది సరైన వ్యూహం కాదు. బీమాను కొనుగోలు చేసే ముందు కంపెనీ ఏ ప్రమాణాలను పరీక్షించాలో తెలుసుకుందాం. మీరు జీవిత బీమాను కొనుగోలు చేయాలనుకుంటే కస్టమర్లు తక్కువ ఫిర్యాదులు ఉన్న కంపెనీని ఎంచుకోవాలి. అలాగే మంచి క్లెయిమ్ సెటిల్మెంట్ రికార్డ్, అధిక కస్టమర్ నిలుపుదల ఉన్న కంపెనీ నుండి మీరు జీవిత బీమాను కొనుగోలు చేయాలి. ఒక కంపెనీ కస్టమర్లు తమ బీమాను తరచుగా పునరుద్ధరించుకుంటే, ఆ కంపెనీ సేవ బాగుందని అర్థం చేసుకోవాలి.


**కంపెనీ నిలకడ**

ఏదైనా కంపెనీ నుండి బీమా కొనుగోలు చేసే ముందు ఆ కంపెనీ స్థిరత్వ నిష్పత్తిని తనిఖీ చేయడం చాలా అవసరం. స్థిరత్వ నిష్పత్తి అనేది ఎంత మంది పాలసీదారులు తమ ప్రీమియంలను సకాలంలో చెల్లిస్తారో, వారి పాలసీలను కొనసాగిస్తున్నారో చూపించే శాతం. పాలసీదారు స్థిరమైన ప్రీమియం చెల్లింపు, అతని పాలసీని కొనసాగించడం వలన కంపెనీ కస్టమర్లకు మంచి సేవను అందిస్తుందని, కస్టమర్లు కంపెనీతో సంతృప్తి చెందారని తెలుస్తుంది.

**క్లెయిమ్ సెటిల్మెంట్**

ఏదైనా కంపెనీ నుండి బీమా తీసుకునే ముందు ఆ కంపెనీ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని కూడా చూడటం అవసరం. క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి కంపెనీ అందుకున్న మొత్తం క్లెయిమ్‌లలో ఎన్ని క్లెయిమ్‌లను చెల్లిస్తుందో చూపిస్తుంది. ఎక్కువ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి కంపెనీ తన క్లెయిమ్‌లలో ఎక్కువ చెల్లిస్తుందని చూపిస్తుంది.


# ఈ చిన్న ట్రిక్ వాడి.. వేయిటింగ్ లిస్ట్‌లో ఉన్న మీ ట్రైన్ టిక్కెట్‌ను కన్ఫామ్ చేసుకోండి!



భారతీయ రైల్వే వెయిటింగ్ లిస్ట్ టిక్కెట్ల కన్ఫర్మేషన్ కోసం కొత్త నియమాలు, గణాంకాలు విడుదల చేసింది. వెయిటింగ్ టిక్కెట్లు మొత్తం సీట్లలో 25% మించకూడదని రైల్వేలు స్పష్టం చేశాయి. రద్దులు, అత్యవసర కోటాల కారణంగా 25 శాతం సీట్లు ఖాళీ అవుతాయి. ప్రతి రైలు ప్రయాణీకుడు ఎదుర్కొనే ఒక ప్రధాన సమస్య వెయిటింగ్ లిస్ట్. చాలా మంది ప్రయాణీకులు రైలు టికెట్ బుక్ చేసుకున్నప్పుడు, అది వెయిటింగ్ లిస్ట్‌ను చూపిస్తుంది. టిక్కెట్లు కన్ఫర్మ్ అవుతాయో లేదో అని ప్రయాణికులు ఆందోళన చెందుతుంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, రైల్వేలు ఇటీవల వెయిటింగ్ టిక్కెట్లపై గణాంకాలు, నియమాలను విడుదల చేశాయి, దీని వలన టికెట్ కన్ఫర్మ్ అవుతుందో లేదో అంచనా వేయడం సులభం అవుతుంది. ఏ తరగతిలోని మొత్తం సీట్లలో వెయిటింగ్ టిక్కెట్లు 25 శాతానికి మించరాదని రైల్వేలు స్పష్టం చేశాయి. ఒక కోచ్‌లో 100 సీట్లు ఉంటే, వెయిటింగ్ లిస్ట్ 25 సీట్లకు మాత్రమే పరిమితం అవుతుంది. మహిళలు, వికలాంగులైన ప్రయాణీకులకు ఉపశమనం కల్పించడం ఈ రూల్ లక్ష్యం. ఈ వ్యవస్థ రద్దీని తగ్గిస్తుందా లేదా అనేది సందేహమే అయినప్పటికీ, ఇది కచ్చితంగా టికెట్ బుకింగ్‌ను మరింత పారదర్శకంగా చేస్తుంది. రైల్వేల నుండి స్పష్టత చాలా అవసరం, ఎందుకంటే చాలా యాప్‌లు నిర్ధారణ అవకాశాలను చూపుతాయి. అయితే అవి చాలా సార్లు కచ్చితమైనవి కావు. భారతీయ రైల్వేలు కొన్ని సగటు గణాంకాలను పంచుకున్నాయి, దీని ఆధారంగా చాలా కచ్చితమైన అంచనా వేయవచ్చు. సగటున దాదాపు 21 శాతం మంది ప్రయాణీకులు టిక్కెట్లు బుక్ చేసుకుని, ఆపై రద్దు చేసుకోవడాన్ని ఎంచుకుంటారు. టిక్కెట్లు బుక్ చేసుకున్నప్పటికీ దాదాపు 4%-%5 శాతం మంది రైలు ఎక్కరు. రైల్వేల అత్యవసర కోటా ఉంది, చాలా సందర్భాలలో ఇది పూర్తిగా ఉపయోగించరు. ఇది కూడా వెయిటింగ్ లిస్ట్‌లుగా మారుస్తారు. అదనంగా మొత్తం సీట్లలో 25 శాతం ఖాళీగా మారే అవకాశం ఉంది, వెయిటింగ్ లిస్ట్‌ల కోటాను చేరుకుంటుంది. ఒక కోచ్‌లో ఎన్ని వెయిటింగ్ లిస్ట్‌లను నిర్ధారించవచ్చు? ఉదాహరణకు ఒక స్లీపర్ కోచ్‌లో మొత్తం 72 సీట్లు ఉంటాయి. రైల్వేలు ఇచ్చిన ఫార్ములా ప్రకారం.. రద్దులు, అత్యవసర కోటాల కారణంగా దాదాపు 25 శాతం సీట్లు ఖాళీగా మారవచ్చు, అంటే దాదాపు 18 సీట్లు. అంటే స్లీపర్ కోచ్‌లో దాదాపు 18 వెయిటింగ్ లిస్ట్‌లు కన్ఫర్మ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

# మీ డబ్బు పెట్టుబడికి ఈ మూడు బ్యాంక్‌లు అత్యంత సురక్షితం..! ఆర్బీఐ గుర్తించిన ఆ బ్యాంకులు ఏవంటే..




భారతదేశంలో మీ డబ్బు భద్రతకు ఆర్‌బిఐ మూడు అత్యంత సురక్షితమైన బ్యాంకులను గుర్తించింది. అవి ఎస్‌బిఐ (%హదీ×%), హెచ్‌డిఎఫ్‌సి ఐసిఐసిఐ బ్యాంకులు. వీటిని 'దేశీయ వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన బ్యాంకులు' అంటారు. ఇవి ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు, అవి ఎప్పటికీ విఫలం కావని ఆర్‌బిఐ హామీ ఇస్తుంది. మీ పొదుపు మరియు పెట్టుబడులు ఈ బ్యాంకులలో పూర్తిగా సురక్షితం. సాధారణంగా ప్రజలు తమ డబ్బును సురక్షితంగా పెట్టుబడి పెట్టడానికి, లేదా ఫిక్స్ డిపాజిట్, పొదుపు చేయడానికి బ్యాంకులపై ఆధారపడతారు. అందువల్ల డబ్బు ఆదా చేయడానికి లేదా ఏదైనా ఒక రుణం తీసుకోవడానికి ఏ బ్యాంకు సురక్షితమైనది. నమ్మదగినదో తెలియక చాలా మంది అయోమయంలో పడుతుంటారు.. కానీ, ఈ సమస్య ఇకపై ఉండదు. ఎందుకంటే డబ్బును పెట్టుబడి పెట్టడానికి దేశంలోని 3 సురక్షితమైన బ్యాంకుల గురించి సమాచారాన్ని వెల్లడించింది. ఆ వివరాల్లోకి వెళితే.. భారతదేశంలో చాలా బ్యాంకులు ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఉన్నాయి. వాటిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%హదీ×), ణఖీజ% బ్యాంక్, బ్యాంక్ దేశంలో అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా పేర్కొనబడ్డాయి. బ్యాంకింగ్ పరిభాషలో ఈ బ్యాంకులను దేశీయ వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన బ్యాంకులు (లు) అని పిలుస్తారు. ఈ మూడు బ్యాంకులు భారత ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు. అవి ఎట్టి పరిస్థితుల్లోనూ విఫలం కావు. దివాళా తీయవు అని పేర్కొంది. ఎందుకంటే ఈ బ్యాంకులు పెద్దవి. అవి ఏదైనా నష్టాన్ని ఎదుర్కొంటే సామాన్యులు ఏ విధంగానూ డబ్బును పోగొట్టుకునే అవకాశం ఉండదు. మీలో చాలా మంది ప్రభుత్వ బ్యాంకులు సురక్షితమైనవని అనుకోవచ్చు. కానీ జాబితాలోని 3 బ్యాంకులలో రెండు ప్రైవేట్ రంగంలో ఉన్నాయి. ఈ మూడు బ్యాంకులు దేశ కి గణనీయంగా దోహదపడతాయి. ఒక చిన్న తప్పు కూడా స్టాక్ మార్కెట్, సామాన్య ప్రజల పెట్టుబడులను ప్రభావితం చేస్తుంది. అందువల్ల, ఈ బ్యాంకులు భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటే, భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని నిర్ణయించాయి. అందువల్ల మీ డబ్బు ఈ 3 బ్యాంకులలో ఉంటే, అది పూర్తిగా సురక్షితం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఈ మూడు బ్యాంకులు ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ నగదు నిల్వలు లేదా మూలధనాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. దీనిని కామన్ ఈక్విటీ టైర్ 1 (%జజు% 1) అని అంటారు. ఇది సంక్షోభ సమయాల్లో ఉపయోగించగల అత్యవసర నిధి. అందువల్ల ఈ బ్యాంకుల పనితీరుపై లేదా పౌరుల డబ్బుపై ఎటువంటి ప్రభావం ఉండదు. కాబట్టి, ఈ బ్యాంకుల్లో డబ్బు ఉండటం సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది.





# మంగ్లీ కొత్త సాంగ్.. ఎక్కడ చూసినా అదే వైబ్..

సింగర్ మంగ్లీ సాంగ్స్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలంగాణ ఫోక్ సాంగ్స్? తో పాపులర్ అయిన ఆమె.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తనదైన వాయిస్ తో వరుస అవకాశాలు దక్కించుకుంటున్న మంగ్లీ.. తెలంగాణకు పల్లె పాటలు, ఫోక్ గీతాలు పాడటంలో ఎక్స్పర్ట్ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. బతుకమ్మ నుంచి బోనాల పాటల వరకు మంగ్లీ పాడని పాట లేదని చెప్పాలి. ఆమె గాత్రానికి శ్రోతలు ఫిదా కావాల్సిందే. పక్కా ఫోక్ సాంగ్ అయినా.. సినిమా పాటలు అయిన తన వాయిస్ తో మెస్మరైజ్ చేయడం గ్యారెంటీ ఇప్పటివరకు అనేక చిత్రాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ను మంగ్లీ తనదైన శైలిలో ఆలపించిన విషయం తెలిసిందే. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రైవేట్ సాంగ్స్ తో సందడి చేసే మంగ్లీ.. ఇప్పుడు మరో ఫోక్ సాంగ్ తో సందడి చేయనుంది. బాయిలోనే బల్లి పలికే అంటూ సాగనున్న పాటను మరో సింగర్ నాగవ్వతో కలిసి మంగ్లీ ఆలపించారు. అందుకు సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మరికొద్ది రోజుల్లో ఫుల్ సాంగ్ విడుదల కానుంది. ఆ సాంగ్ గ్లింప్స్ ఇప్పుడు మామూలు రెస్పాన్స్ సొంతం చేసుకోవడం లేదని చెప్పాలి. ఇప్పటి వరకు యూట్యూబ్ లో 1.2 మిలియన్లకు పైగా వ్యూస్ సంపాదించుకుంది. యూట్యూబ్ ను షేక్ చేస్తున్న గ్లింప్స్.. ఎక్కడ చూసినా సందడి చేస్తూనే ఉంది. ఇన్ స్టాగ్రామ్ లో అయితే అనేక మంది ఆ గ్లింప్స్ కు రీల్స్ చేస్తూ పోస్ట్ చేస్తున్నారు. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. మొత్తానికి బాయిలోనే బల్లి పల్లికే పాట దూసుకుపోతోంది. ముఖ్యంగా సింగర్ మంగ్లీ పాట పాడితే ఆ హుషారు ఎలా ఉంటుందో తెలుసుగా.. ఫోక్ సాంగ్స్ లో హంగామా తెలుసుగా.. ఇప్పుడు కూడా సాంగ్ విషయంలో అదే రిపీట్ అయింది. దానికి తోడు మంగ్లీ అదిరిపోయే స్టెప్పులు వేయడంతో.. మరింత ఆకట్టుకునే విధంగా మారింది. ఏదేమైనా ఫుల్ సాంగ్ వచ్చాక మాత్రం ఏ డీజేలో అయినా అదే ప్లే అవ్వడం పక్కా అనే చెప్పాలి. కమల్ ఇస్లావత్ రాసిన ఆ పాటను సురేష్ బొబ్బిలి హుషారెత్తించే ట్యూన్ తో కంపోజ్ చేశారు. శేఖర్ వైరస్ కొరియోగ్రఫీ బాధ్యతలు తీసుకోగా.. దాము రెడ్డి కోస్నం దర్శకుడిగా వ్యవహరించారు. మరి బాయిలోనే బల్లి పలికే కంప్లీట్ సాంగ్ ఎప్పుడు వస్తుందో.. ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఫ్యాన్ మూమెంట్: జక్కన్నతో శృతి!

**అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది.**



ప్రతి ఒక్కరు ఎవరో ఒకరిని అభిమానిస్తూ ఉంటారు. అది సినిమా ఇండస్ట్రీలో అయినా సరే లేదా ఇతర రియల్ లైఫ్ లో అయినా సరే.. ఇక ఫ్యాన్స్ అనగానే ఎక్కువ గుర్తుకు వచ్చేది సినిమా ఇండస్ట్రీ వారికే. సినిమా ఇండస్ట్రీలో ఉండే ఎంతో మంది హీరో హీరోయిన్లకు,డైరెక్టర్లకు, సింగర్లకు అభిమానులు ఉంటారు. ఇకపోతే సెలబ్రిటీలకు అభిమానులు ఉండడమే కాదు ఆ సెలబ్రిటీలకు కూడా ఫేవరెట్ సెలబ్రిటీలు ఉంటారనడంలో సందేహం లేదు. అలా ఇప్పటికే ఇండస్ట్రీలో ఉండే ఎంతోమంది హీరోలు, హీరోయిన్లు తమ అభిమాన సెలబ్రిటీల గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? విషయంలోకి వెళ్తే.. శృతిహాసన్ రీసెంట్ గా రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన సంచారి అనే సాంగ్ ని పాడిన సంగతి మనకు తెలిసిందే. మహేష్ బాబు పాత్రని ఎలివేట్ చేస్తూ సంచారి అనే సాంగ్ ని మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి.. చైతన్య ప్రసాద్ తో అద్భుతంగా రాయించారు. ఈ అద్భుతమైన పాటకి శృతిహాసన్ తన గొంతుతో ప్రాణం పోసింది. అలా సైలెంట్ గా వచ్చిన సంచారి సాంగ్ సోషల్ మీడియాలో మెయిన్ మీడియాలో సంచలనం క్రియేట్ చేస్తోంది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే మహేష్ బాబు నటించిన మూవీలో పాట పాడి భాగమైన శృతిహాసన్ తాజాగా రాజమౌళితో ఉన్న ఫోటోలు షేర్ చేసుకొని ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ రాసుకొచ్చింది. అయితే రాజమౌళికి శృతిహాసన్ పెద్ద వీరాభిమానట. అలా ఆయన్ని కలవడంతో ఇది ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ సోషల్ మీడియాలో ఈ ఫోటోని షేర్ చేసి తెగ సంబరపడిపోయింది. ప్రస్తుతం శృతిహాసన్ షేర్ చేసిన ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది శృతిహాసన్ ఈ పోస్ట్ పై కామెంట్లు పెడుతున్నారు.. అలా శృతిహాసన్ తన అభిమాన డైరెక్టర్ ని కలుసుకొని.. ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! శృతిహాసన్ హీరోయిన్ గానే కాకుండా గాయనిగా కూడా ఇండస్ట్రీకి తెలుసు. సినిమాల్లోకి గాయనిగా ఎంట్రీ ఇచ్చిన శృతిహాసన్ ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. ఒకప్పుడు వరుస ఫ్లాప్ లతో ఐరన్ లెగ్ హీరోయిన్ గా పేరు సంపాదించిన ఈ ముద్దుగుమ్మ.. గబ్బర్ సింగ్ మూవీతో స్టార్డం సంపాదించింది.ఆ తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో రాణిస్తున్న శృతిహాసన్.. చాలా రోజుల తర్వాత ఎస్ఎస్ఎంబి 29 మూవీ కోసం సంచారి అనే సాంగ్ పాడి మరొకసారి సింగర్ గా అవతారం ఎత్తింది. ఈ పాటకి అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు శృతిహాసన్ వాయిస్ ని పొగుడుతున్నారు. శృతిహాసన్ రీసెంట్ గానే రజినీకాంత్ నటించిన కూలీ మూవీలో కీ రోల్ పోషించింది.



అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు.

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్దమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. 'నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! రేసులో ఇంకా వెనుకబడే: అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను' అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన 'జటాధర' సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. ఓ పెద్ద సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా సోనాక్షి రేసులో వెనుకబడిన మాట మాత్రం వాస్తవం.

## అన్నీ తెలుసనుకుంటే పప్పులో కాలేసినట్లే!



# సంతాన ప్రాప్తిరస్తు పబ్లిక్ టాక్ ఏంటి..?




వందల కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించే స్టార్ సినిమాలే కాదు వెరైటీ కంటెంట్ తో వచ్చే చిన్న సినిమాలు అదే లో బడ్జెట్ సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రధానంగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలనే ప్లాన్ తో వచ్చే సినిమాలకు ఎక్కువ స్కోప్ దొరుకుతుంది. అందుకే చిన్న సినిమాలన్నీ ప్రధానంగా కామెడీని బేస్ చేసుకునే చేస్తుంటారు. ఈ విధంగానే లాస్ట్ వీక్ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వచ్చి సక్సెస్ అందుకుంది. ఈ వారం మరో సినిమా సంతాన ప్రాప్తిరస్తు సినిమా వచ్చింది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ దగ్గర నుంచి మిశ్రమ స్పందన వచ్చిన ఈ సినిమాకు పబ్లిక్ ఒపీనియన్ ఎలా ఉందో చూద్దాం.. ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు.. సంజీవ్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో విక్రాంత్, చాందిని చౌదరి లీడ్ రోల్స్ లో నటించారు. సినిమా టైటిల్ కు తగినట్టుగానే పిల్లలు పుట్టరనే ప్రాబ్లం ఉన్న హీరో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాక వచ్చే సమస్యలతోనే ఈ సినిమా కథ కథనం నడుస్తుంది. ఐతే ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తున్నాయని రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ వీక్ ఆడియన్స్ ని మెప్పించేలా ఉందని ఆడియన్స్ రియాక్షన్ ఉంది. ఫ్యామిలీ ఆడియన్స్ ఓ సినిమాను బాగుంది అంటే అది కచ్చితంగా సక్సెస్ అవుతుంది. ఐతే ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎక్కువగా ఎంటర్టైనింగ్ గా ఉంది కాబట్టి సంతాన ప్రాప్తిరస్తు సినిమాకే ఆడియన్స్ ఇంట్రెస్ట్ ఉంది. పోటీగా వచ్చిన సినిమాలు వెరైటీ కథ కావడంతో ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, ఎంటర్టైన్మెంట్ ప్రధానంగా సంతాన ప్రాప్తిరస్తు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఐతే సినిమాలో అక్కడక్కడ కాస్త ట్రాక్ తప్పినా వారు పెట్టిన టికెట్ కి వర్త్ వాచింగ్ అనిపించేలా ఈ సినిమా ఉందని అంటున్నారు. అంతేకాదు సినిమా రిలీజ్ ముందు ప్రమోషన్స్ కూడా సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు ప్లస్ అయ్యాయి. సినిమాలో లీడ్ పెయిర్ తో పాటు వెన్నెల కిషోర్ కామెడీ, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం కూడా బాగా ఎంటర్టైన్ చేశారు. క్లైమాక్స్ లో ఎమోషన్ అయితే వర్క్ అవుట్.. ఇక సినిమాకు ఏదైతే బలంగా ఉండాల్సిన క్లైమాక్స్ కూడా ఎమోషనల్ గా కొంతమేరకు ఆడియన్స్ ని మెప్పించింది. అందుకే సంతాన ప్రాప్తిరస్తు ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎంటర్టైన్మెంట్ కోరుకునే ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయిస్ అయ్యే ఛాన్స్ ఉందని ఆడియన్స్ చెబుతున్నారు. ఐతే సినిమాలో కొన్ని విషయాల్లో అక్కడక్కడ గాడి తప్పినా ఓవరాల్ గా ఏదైతే మేకర్స్ అనుకున్నారో దాని వరకు ఐతే బెటర్ అవుట్ పుట్ ఇచ్చారని ప్రేక్షకుల స్పందన వస్తుంది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ రివ్యూ రేటింగ్ ఎలా ఉన్నా కూడా ఆడియన్స్ కు మాత్రం ఇదొక వన్ టైం వాచబుల్ ఎంటర్టైనింగ్ సినిమాలాగా వారు చెబుతున్నారు. అఫ్కోర్స్ సినిమాలో కొన్ని ట్రాక్ తప్పినా ఇంకాస్త బెటర్ స్క్రీన్ ప్లే ఉండి ఉంటే యునానిమస్ గా హిట్ టాక్ వచ్చే ఛాన్స్ ఉండేది.

# బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా?



టాలీవుడ్ యంగ్ హీరోలు, బావా బావమరుదులు శర్వానంద్, రామ్ ప్రస్తుతం తమ అప్ కమింగ్ మూవీలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇద్దరూ బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. మంచి విజయం సాధించి గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. అందుకు గాను కొత్త చిత్రాల కోసం బాగా కష్టపడుతున్నారు. అందులో భాగంగా ఇప్పుడు రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా.. శర్వానంద్ బైకర్ మూవీలతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలే ఉన్నాయి. ఆయా చిత్రాల మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే ఇప్పుడు శర్వా, రామ్ రిస్క్ చేస్తున్నట్లు కనిపిస్తున్నారని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. వారిద్దరి సినిమాలు రెండూ కూడా అఖండ 2 తాండవం రిలీజ్ అయిన దగ్గర్లోనే విడుదల కానున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకాకు కాస్త గ్యాప్ అయినా ఉన్నా.. బైకర్ మూవీ అఖండ 2 వచ్చిన నెక్స్ట్ డేనే రానుంది. నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటిస్తున్న అఖండ-2.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకుంది. ఇప్పటికే ప్రమోషన్స్ కూడా స్టార్ట్ అవ్వగా.. డిసెంబర్ 5వ తేదీన పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అక్కడికి వారం ముందు నవంబర్ 28వ తేదీన ఆంధ్రా కింగ్ తాలూకా విడుదల అవ్వనుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! దీంతో అనుకున్నట్లు అఖండ-2 మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయితే కచ్చితంగా రామ్ మూవీపై ఎఫెక్ట్ పడుతుంది. ఒకవేళ ఆంధ్రా కింగ్ తాలూకా హిట్ అయినా కూడా అఖండ-2 వచ్చాక సినీ ప్రియుల దృష్టి అటు మల్లుతుంది. అందుకే థియేట్రికల్ రన్ పై ప్రభావం పడనుంది. వారం వరకు ఓకే అయినా ఆ తర్వాత వసూళ్లు తగ్గుతాయి. అదే సమయంలో బైకర్ మూవీ డిసెంబర్ 6వ తేదీన రిలీజ్ కానుంది. అఖండ సీక్వెల్ ముందు ఆ సినిమా తట్టుకోవాలంటే అదిరిపోయే టాక్ రావాలి. ఎందుకంటే అఖండకు పోటీగా రిలీజ్ అవ్వడమంటే మామూలు విషయం కాదు. బైకర్ వసూళ్లపై కచ్చితంగా ప్రభావం ఉంటుంది. అందుకే రామ్, శర్వా రిస్క్ చేస్తున్నారని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. మరేం జరుగుతుందో.. బావ బావమరుదులు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ అందుకుంటారో వేచి చూడాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com